ANDHRAJYOTHY


ఆంధ్రజ్యోతి

****

నల్లగొండ

3

బుధవారం 2 జూలై 2025



చికెన్ ధరలు	
లైవ్	147
డ్రెస్	213
స్కిన్‌లెస్	243
గుడ్లు డజన్	66
ఉష్ణోగ్రత	
గరిష్ఠం	33.0
కనిష్ఠం	21.4

• వర్షం



జిల్లాలో మంగళవారం రాత్రి పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

అమాత్యులు పరిష్కరిస్తారని..

- ఉమ్మడి జిల్లా సమీక్షా సమావేశం నేడు
- మొదటిసారి వస్తున్న నూతన ఇన్‌చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- అభివృద్ధి, సంక్షేమ పథకాలపై సమగ్రంగా చర్చించే అవకాశం
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమశాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా బాధ్యతలు చేపట్టాక బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించే ఉమ్మడి జిల్లా స్థాయి సమీక్షా సమావేశానికి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,మంత్రులు ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో పాటు ఇతర ప్రజాప్రతినిధులు, మూడు జిల్లాల కలెక్టర్లు, ఇతర శాఖల అధికారులు హాజరు కానున్నారు. ఈ సమావేశం ద్వారా పలు సమస్యలకు పరిష్కారం లభిస్తుందని జిల్లా ప్రజలు ఆశలు పెంచుకున్నారు.

- (ఆంధ్రజ్యోతిప్రతినిధి,నల్లగొండ)

ఉమ్మడి జిల్లాలో నెలకొన్న కీలకమైన సమస్యలను మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు సమీక్షా సమావేశంలో చర్చించి వాటి పరిష్కారానికి అధికారులకు ఆదేశాలిస్తారని ప్రజలు ఆశిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు, భూభారతి, రైతుభరోసా, సన్నబియ్యం పంపిణీతో పాటు, ఉమ్మడి జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై సమీక్ష జరగనుంది. ప్రధానంగా ఏఎమ్మార్పీ కాల్వల మరమ్మతులు, బ్రాహ్మణవెల్లంల, డిండి ఎత్తిపోతల పథకాలు, గంధమల్ల రిజర్వాయర్లకు భూసేకరణ అంశాలను చర్చించే అవకాశం ఉంది. వీటితో పాటు పలు ప్రాంతాల్లో గ్రామీణ రోడ్లు నిర్మించాల్సి ఉండగా, నిధుల కోసం ఎమ్మెల్యేలు ప్రస్తావించాలనే సూచనలు వస్తున్నాయి. వానాకాలం సీజన్ ఆరంభమైన నేపథ్యంలో సీజనల్ వ్యాధులపై వైద్య, ఆరోగ్యశాఖను అప్రమత్తం చేసేందుకు అవసరమైన సూచనలివ్వడంతో పాటు, గ్రామ పంచాయతీల్లో బ్లీచింగ్, పారిశుధ్యం నిర్వహణ పనులు సవ్యంగా కొనసాగేలా ఆదేశాలివ్వాలని, అదేవిధంగా తాగునీటి పైప్‌లైన్ల మరమ్మతులు, వాటర్ ట్యాంకులను తక్షణం శుభ్రం చేయించడంపై ప్రత్యేక దృష్టిసారించాలని ప్రజలు కోరుతున్నారు.

డబుల్ బెడ్‌రూమ్‌లు కేటాయింపులకు ఎదురుచూపు..

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గత ప్రభుత్వ హయాంలో అసంపూర్తిగా నిలిచిన డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు అందజేసేందుకు ఈ సమావేశం ద్వారా ఆదేశాలిస్తారని అర్హులు ఆశిస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 4,716 డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం పూర్తిచేయడంతో పాటు, ఆయా కాలనీల్లో మౌలిక వసతులు కల్పించి లబ్ధిదారులకు వాటిని అందజేయాలని కోరుతున్నారు. ఇన్‌చార్జి మంత్రి సమక్షంలోనే లబ్ధిదారులను ఎంపికచేయాల్సి ఉండగా..

- మిగతా 5వ పేజీలో...

రాజకీయంగా కొన్నాళ్లుగా నిశ్శబ్దంగా ఉన్న పల్లెల్లో స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చలు ప్రారంభమయ్యాయి. గ్రామపంచాయతీ ఎన్నికలను సెప్టెంబరులోగా నిర్వహించాలని హైకోర్టు ఆదేశించడంతో, ప్రభుత్వానికి కచ్చితంగా ఎన్నికలు నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో పల్లెల్లో మూడు నెలల ముందుగానే స్థానిక సంస్థల ఎన్నికల వాతావరణం నెలకొంది. ఏ చౌరస్తాల్లో చూసినా ఏ పార్టీ నుంచి ఎవరెవరు బరిలో ఉంటారనే చర్చలు జోరందుకున్నాయి.

- (ఆంధ్రజ్యోతి, యాదాద్రి)



పల్లెలకు ఎన్నికళ

- స్థానిక సంస్థల ఎన్నికలకు త్వరలో నోటిఫికేషన్
- పట్టణాలు విడిచి గ్రామాల బాటపట్టిన ఆశావహులు
- ఓటర్లకు పలకరింపులు, ఆర్థిక సహాయాలు
- రిజర్వేషన్లపై నేతల్లో ఉత్కంఠ

త్వరలో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనుండటంతో జిల్లాలో జడ్పీటీసీ, ఎంపీటీసీలతోపాటు సర్పంచ్‌గా పోటీ చేయాలనుకుంటున్న ఆశావహులు ప్రజలతో మమేకమవుతున్నారు. ఉదయం నుంచి పల్లెల్లో పర్యటిస్తూ పలకరింపులతో ముందుకు సాగుతున్నారు. గతంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు మొత్తం 50శాతంగా ఉండేవి. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాల్సి ఉండగా, స్థానిక సంస్థల ఎన్నికల్లో సామాజిక న్యాయం పాటిస్తామని ఆ పార్టీ అధిష్ఠానం ఇప్పటికే స్పష్టం చేసింది. అయితే మిగతా పార్టీలు కూడా బీసీలకు టికెట్లు కేటాయించడంపై కసరత్తు చేస్తున్నాయి. మరోవైపు గత ప్రభుత్వం చేసిన పంచాయతీరాజ్ చట్టం-2019 ప్రకారం స్థానిక సంస్థల్లో పదేళ్ల వరకే ఒకే రిజర్వేషన్ కొనసాగించాలి. కాగా, కాంగ్రెస్ ప్రభుత్వం పాత చట్టానికి సవరణలు చేసింది. పాత విధానానికి స్వస్తి పలికి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కొత్తగా రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియను చేపట్టే అవకాశం ఉంది. రిజర్వేషన్లు మారే అవకాశం ఉండటంతో రాజకీయ పార్టీల నేతలు వారికి అనుకూలంగా రిజర్వేషన్ వస్తుందనే ఆశతో ముందుకు సాగుతున్నారు. అధికార పార్టీతో పాటు అన్ని పార్టీల్లోనూ స్థానిక సంస్థల్లో టికెట్ల కేటాయింపు ఎలా ఉంటుందనే ఉత్కంఠత...

- మిగతా 5వ పేజీలో...

పట్టణాలు విడిచి పల్లెబాట

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ఖాయం కావడంతో పోటీ చేయాలనుకున్న నేతలు పట్టణాలు విడిచి పల్లెబాట పట్టారు. జిల్లా హైదరాబాద్ నగరానికి చేరువలో ఉండటంతో వ్యాపారాలు, పిల్లల విద్య కోసం పలు రాజకీయ పార్టీల నేతలు హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో నివసిస్తూ అప్పుడప్పుడూ స్వగ్రామానికి వస్తుంటారు. అయితే ఎన్నికలు సమీపిస్తుండటంతో పట్టణాలు విడిచి గ్రామాల బాటపట్టారు. ఆశావహులు పల్లెల్లోని వారి అనుచరులతో సమావేశాలు నిర్వహిస్తూ, ఎన్నికల్లో ఎలా వ్యవహరించాలనే తీరు తెన్నులపై సమాలోచనలు చేస్తున్నారు. ఉదయం నుంచే పల్లెల్లో పర్యటిస్తూ అక్క,అన్న,చెల్లి, తమ్ముడు అంటూ పలకరించి యోగక్షేమాలు తెలుసుకుంటున్నారు. నాయకులు పల్లె బాటపట్టడంతో గ్రామీణంలో ముందస్తుగానే ఎన్నికల సందడి ఏర్పడింది.

ఇక ఎక్కడి ఉద్యోగులు అక్కడే

- శాఖాపర విచారణ చేసిన అధికారులు
- దొడ్డిదారిన పనిచేస్తున్న ఉద్యోగులపై చర్యలు
- దిద్దుబాటు చర్యలు చేపట్టిన విద్యుత్‌శాఖ

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

నల్లగొండ/నల్లగొండ టౌన్, జూలై 1 (ఆంధ్రజ్యోతి): అక్రమ ఆదాయం కోసం దొడ్డిదారిన ఇష్టమొచ్చిన చోట పనిచేస్తూ ప్రభుత్వ నిబంధనలకు బేఖాతరు చేసిన విద్యుత్‌శాఖ ఉద్యోగులపై శాఖపర చర్యలు మొదలయ్యాయి. గత నెల 30న 'ఆంధ్రజ్యోతి'లో 'కొలువు ఒక చోట, విధులు నచ్చిన చోట' శీర్షికన వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. దీనిపై ఆ శాఖకు చెందిన ఉన్నతాధికారులు ప్రత్యేక సమావేశం నిర్వహించి నివేదికను రూపొందించారు. లైన్‌మెన్‌లు, ఆపరేటర్లు, ఇతర క్షేత్రస్థాయి సిబ్బంది అసలు పోస్టింగ్‌లు ఎక్కడ? వారు ప్రస్తుతం ఎక్కడ పనిచేస్తున్నారు? అనే దానిపై ఆరా తీశారు. మునుగోడు విద్యుత్ శాఖ సబ్ డివిజన్‌లోని గట్టుప్పల్, చండూరు, మునుగోడు మండలాల్లో ఉద్యోగులు వారికి కేటాయించిన చోటకాకుండా అంతర్గత ఒప్పందాలతో కొన్నేళ్లుగా నచ్చినచోట పనిచేస్తున్న విషయాన్ని ఉన్నతాధికారులు గుర్తించారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ బిల్లింగ్ ప్రక్రియ నడుస్తుండటంతో వారు ఈనెల 7వ తేదీ తరువాత పోస్టింగ్ ప్రాంతాలకు వెళ్లాలని ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా మంగళవారం నుంచి సబ్‌స్టేషన్ ఆపరేటర్లు యథావిధిగా వారికి కేటాయించిన ప్రాంతంలో పనిచేయాలని, లేదంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దీంతో వారంతా ఆయా సబ్‌స్టేషన్లకు వెళ్లి విధుల్లో చేరారు.

విరివిగా మొక్కలు నాటాలి

- జడ్పీ సీఈవో శ్రీనివాసరావు



చెరుకుపల్లి కేజీబీవీలో సోక్‌పిట్‌ను పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో శ్రీనివాసరావు

కేతేపల్లి, కట్టంగూరు, జూలై 1(ఆంధ్రజ్యోతి): హరితహారంలో భాగంగా గ్రామాల్లో విరివిగా మొక్కలు నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను జడ్పీ సీఈవో బి.శ్రీనివాసరావు ఆదేశించారు. మంగళవారం కేతేపల్లి మండలంలోని చెరుకుపల్లి గ్రామంలో ఉపాధి హామీ, స్వచ్ఛభారత్ నిధులతో చేపట్టిన వివిధ పనుల పురోగతిని సమీక్షించారు. కేజీబీవీలో నిర్మించిన కమ్యూనిటీ సోక్‌పిట్, రూఫ్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్, వన నర్సరీలోని మొక్కలను పరిశీలించారు. అలాగే స్వచ్ఛభారత్ కింద మురుగు కాల్వ చివర్లో నిర్మించాల్సిన కమ్యూనిటీ సోక్‌పిట్‌కు శంకుస్థాపన చేశారు. కట్టంగూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం పక్కన ఇంకుడు గుంత నిర్మాణ పనులను పరిశీలించారు. ఆయా కార్యక్రమాల్లో ఆయన మాట్లాడుతూ, పనులను నాణ్యంగా, త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. హరితహారంలో మొక్కలు పెద్ద సంఖ్యలో నాటడంతో పాటు వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో ఒక్కో ఇంటికి ఆరు మొక్కల చొప్పున పంపిణీ చేసి నాటించాలన్నారు. డ్రైనేజీ నుంచి వచ్చే మురుగునీరు వృథాగా బయటికి వెళ్లకుండా ఇంకుడు గుంతలను నిర్మించాలని, కట్టంగూరు మండలానికి 26 ఇంకుడు గుంతలు మంజూరయ్యాయని అన్నారు. ఆయన వెంట ఎంపీడీవోలు బి.శ్రీనివాసరావు, జ్ఞాన ప్రకాశ్‌రావు, పీఆర్ ఏఈ సంపత్‌కుమార్, ఇన్‌చార్జి ఎంపీవో చలపతి, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనారాయణ, ఈజీఎస్ ఎఫ్ఏ జేబున్నిసా, ఎరుకల సత్తయ్య, కానుగు వెంకన్న, జానకిరాములు, శ్రీను, నర్సింగ్ శ్రీను, తదితరులు ఉన్నారు.

గుణాత్మక మార్పునకు కృషిచేయాలి

నాంపల్లి, జూలై 1 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లో గుణాత్మక మార్పునకు ప్రతీ ఉపాధ్యాయుడు కృషి చేయాలని జిల్లా విద్యాధికారి భిక్షపతి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, భవిత కేంద్రాలను ఆయన తనిఖీచేశారు. మధ్యాహ్న భోజన మెనూను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు అర్థమవుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమై సమయపాలన పాటించి విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలని సూచించారు. ప్రతీ ఉపాధ్యాయుడు టీఎల్ఎం సహాయంతో పాఠాలను బోధించాలని సూచించారు. వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. ఆయన వెంట ఎంఈవో మల్లికార్జునరావు, ప్రధానోపాధ్యాయుడు అజయ్‌కుమార్ ఉన్నారు.

రెండున్నర నెలల్లో 1,500 కేసుల పరిశీలన

- రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ షమీమ్ అక్తర్

నల్లగొండ టౌన్, జూలై 1(ఆంధ్రజ్యోతి): రెండున్నర నెలల్లో రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ 1,500 కేసులను పరిశీలించి ఉత్తర్వులు జారీ చేసిందని రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ తెలిపారు. జిల్లాకేంద్రంలోని రోడ్లు, భవనాల అతిథి గృహంలో మంగళవారం మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడారు. మానవ హక్కులకు భంగం కలిగినప్పుడు వచ్చిన ఫిర్యాదులను మానవ హక్కుల కమిషన్ పరిశీలించి చర్యలు తీసుకుంటుందన్నారు. రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ 2025 ఏప్రిల్ 17వ తేదీన బాధ్యతలు తీసుకుందని, తనతో పాటు, మరో ఇద్దరు సభ్యులు కమిషన్‌లో ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడైనా మానవ హక్కులు ఉల్లంఘన జరిగినప్పుడు ఆన్‌లైన్ ద్వారా లేదా రాతపూర్వకంగా దరఖాస్తు ఇస్తే వాటిని పరిశీలించి, పూర్తి విచారణ చేసిన తర్వాత చర్యలు తీసుకుంటామని స్పష్టంచేశారు. విచారణ అనంతరం అవసరమైతే ప్రభుత్వానికి సిఫారసు చేస్తామని తెలిపారు. పని చేయించుకున్న వారికి వేతనాలు చెల్లించకపోవడం, వారి హక్కులకు, స్వేచ్ఛకు, సమానత్వానికి ఆటంకం కలిగడం, ఇలాంటివన్నీ మానవ హక్కుల ఉల్లంఘన కిందికి వస్తాయన్నారు. వీటిపై ఫిర్యాదులు వచ్చినప్పుడు వెంటనే స్పందిస్తామని తెలిపారు. కమిషన్ ఛార్జ్ తీసుకున్న సమయంలో 11,500 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, రెండున్నర నెలల కాలంలో 1500 కేసులు పరిశీలించి ఉత్తర్వులు జారీ చేసినట్టు తెలిపారు. కొన్ని సుమోటో కేసులు సైతం తీసుకుంటామని, అలాగే బాధితుల తరఫున ఇచ్చే దరఖాస్తులను సైతం కమిషన్ స్వీకరిస్తుందని తెలిపారు. ముఖ్యంగా విద్య, వైద్య తదితర సంస్థలను సందర్శించి సరైన విధంగా అమలవుతున్నది లేనిది పరిశీలిస్తామని తెలిపారు. మానవ హక్కులపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు మానవ హక్కుల కమిషన్ చర్యలు తీసుకుంటుందని, ప్రతి ఒక్కరికి మంచి విద్య, వైద్యం, సమానత్వం అందాల్సిన బాధ్యత రాజ్యాంగ ప్రకారం ఉందని తెలిపారు.



విలేకరులతో మాట్లాడుతున్న షమీమ్ అక్తర్

సమాజంలో వైద్య వృత్తి పవిత్రమైనది : కలెక్టర్

నల్లగొండ టౌన్, జూలై 1 (ఆంధ్రజ్యోతి): వైద్య వృత్తి సమాజంలో పవిత్రమైన, కీలకమైనదని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఆపద సమయంలో ప్రజలందరికీ ఆపద్బాంధవుడిలా కనిపించే వైద్యులను ప్రజలు ఎంతగానో గౌరవిస్తారని అన్నారు. మంగళవారం జాతీయ వైద్యుల దినాన్ని పురస్కరించుకొని ఉత్తమ సేవలందించిన వైద్యులను తన క్యాంపు కార్యాలయంలో శాలువాలు, జ్ఞాపికలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అనారోగ్యంతో బాధపడే వారిని ప్రమాదస్థితి నుంచి కాపాడే శక్తి కేవలం వైద్యుడికే ఉందన్నారు. మానవతా దృక్పథంతో చేసే పవిత్రమైన వృత్తిలో వైద్యులుగా ఉండడం అదృష్టమన్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో పుట్ల శ్రీనివాస్, డీసీహెచ్ఎస్ డాక్టర్ మాతృనాయక్, డిప్యూటీ డీఎంహెచ్‌వోలు డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, తదితరులు ఉన్నారు.



సన్మానం పొందిన వైద్యులతో కలెక్టర్ ఇలా త్రిపాఠి

వర్షంలో కూర్చోబెట్టడం ఏంటి?

(ఆంధ్రజ్యోతి, తిరుమలగిరి(సాగర్)): విద్యార్థినుల వర్షంలో కూర్చోబెట్టడం ఏంటని కేజీబీవీ ఉపాధ్యాయులపై కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని కేజీబీవీని అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్‌తో కలిసి తనిఖీచేశారు. చినుకులు కురుస్తుండగా, చెట్ల కిందనే విద్యార్థినులను కూర్చోబెట్టడంపై అసహనం వ్యక్తం చేశారు. నూతనంగా నిర్మించిన కేజీబీవీ భవనం ప్రారంభించినా అందులోకి ఎందుకు మారలేదని ఎస్‌వో కవితపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నూతన భవనంలో కొన్ని పనులు ఉండటంతో మారలేదని ఎస్‌వో వివరించారు. అనంతరం విద్యార్థినులతో వైజాగ్ స్పెల్లింగ్ రాయాలని చెప్పగా ఎవ్వరూ సరిగా రాయకపోవడంతో ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అక్కడే ఉన్న ఎంఈవో శ్రీనివాస్, ఎస్‌వో, బోధనా సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం నూతన కేజీబీవీ భవనాన్ని పరిశీలించారు. మిగిలి ఉన్న పనులను సత్వరమే పూర్తి చేసి పాఠశాలను దీనిలోకి మార్చాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మండలానికి నూతనంగా మంజూరైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి ప్రతిపాదించిన రంగుండ్ల రోడ్డులోని ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. ఆమె వెంట అనుముల తహసీల్దార్ రఘు, ఆర్ఐ లక్ష్మీకాంత్, ఎంపీవో భిక్షంరాజు, తదితరులు ఉన్నారు.

నెల్లికల్ లిఫ్టు పనులు వేగవంతం చేయాలి

వర్షాకాలం దృష్ట్యా నెల్లికల్ లిఫ్ట్ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సాగర్ జలాశయ తీరంలో నిర్మిస్తున్న ఎత్తిపోతల పథకం పంప్ హౌస్ పనులను మంగళవారం తనిఖీ చేశారు. వర్షాల వల్ల సాగర్ జలాశయం నిండితే పనులకు అంతరాయం కలిగే అవకాశం ఉన్నందున సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు, లిఫ్ట్ ఏజెన్సీ నిర్వాహకులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎత్తిపోతల పథకంతో మండలంలోని 11గ్రామాల్లో 24,624 ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉందని అధికారులు కలెక్టర్‌కు తెలిపారు. కలెక్టర్ వెంట ఇరిగేషన్ శాఖ డీఈఈ సీతారాం, పెద్దవూర తహసీల్దార్ శ్రీనివాస్, ఏఈ రవి ఉన్నారు.

మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి

- ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

చండూరు, జూలై 1 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్‌ను నిలిపి, మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో బూటకపు ఎన్‌కౌంటర్లు చేస్తోందని, చర్చలకు వస్తామని మావోయిస్టు పార్టీ ప్రకటించినా పట్టించుకోవడం లేదన్నారు. దేశంలో మావోయిస్టు పార్టీని నిర్మూలిస్తామని అమిత్‌షా డెడ్‌లైన్ పెట్టడం ప్రభుత్వ రాక్షసత్వానికి నిదర్శనమన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో అటవీ, ఖనిజాలు, సహజ వనరులను కార్పొరేట్, మల్టీనేషన్ కంపెనీలకు దారాదత్తం చేయడం దీని వెనుక ఉన్న అసలు ఉద్దేశమన్నారు. ఎన్‌కౌంటర్ పేరుతో అమాయకులైన ఆదివాసీ ప్రజలను చంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఆర్థిక అసమానతలు, దారిద్ర్యం ఉన్నంతకాలం ఇలాంటి ఉద్యమాలు మరింత పుట్టుకొస్తాయన్నారు. ప్రశ్నిస్తున్న ఉద్యమకారులపై అర్బన్ నక్సల్స్ అంటూ ముద్ర వేసి అక్రమ కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శత్రుదేశమైన పాకిస్థాన్‌తో చర్చలు జరిపి కాల్పుల విరమణ చేసిన కేంద్ర ప్రభుత్వం, మావోయిస్టులతో చర్చలు జరపడానికి వచ్చిన ఆటంకం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేట్‌పరం చేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా వామపక్షాల ఆధ్వర్యంలో ఈ నెల 9న దేశవ్యాపంగా కార్మికలోకంతో నిరసన, సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో భూమిలేని నిరుపేదలు ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న వారికి ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఫార్మా కంపెనీల ఏర్పాటుతో భూగర్భ జలాలు కలుషితమై ప్రజలు అనారోగ్య పాలవుతున్నారన్నారు. మునుగోడు నియోజకవర్గంలో కాలుష్యం వెదజల్లుతున్న ఫార్మా కంపెనీలకు వ్యతిరేకంగా ఆగస్టు నెలలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. సమావేశంలో నాయకులు నలపరాజు రామలింగయ్య, అంజాచారి, గురిజ రామచంద్రం, తీర్పాటి వెంకటేశ్వర్లు, నలపరాజు సతీష్ కుమార్, శ్రీను, బండమీది వెంకన్న, పరమేశ, ఊశయ్య, నవీన్‌కుమార్, పాల్గొన్నారు.

మునిసిపల్ తాజా మాజీ చైర్మన్ భవనం కూల్చివేత

4

పథకాలను వినియోగించుకోవాలి

- డీఆర్డీఏ పీడీ శేఖర్‌రెడ్డి



శిక్షణలో మాట్లాడుతున్న డీఆర్డీఏ పీడీ శేఖర్‌రెడ్డి

డిండి, జూలై 1 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం మహిళల కోసం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని డీఆర్డీఏ పీడీ శేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మహిళా సమాఖ్యల రెండు రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం మహిళా సంఘాలకు అమలుచేస్తున్న అద్దె బస్సులు, సోలార్‌ప్లాంట్‌లు, డ్రోన్‌లు, ప్రమాద బీమా గురించి వివరించారు. వీవోఏబీ (విలేజ్ ఆర్గనేజేషన్ ఆఫీస్ బేరర్స్) విధులు, బాధ్యతలు తెలుసుకొని పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా పీడీని మహిళా సంఘాల సభ్యులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఎనమళ్ల అనిత, కార్యదర్శి జయమ్మ, కోశాధికారి ఎండి.షబానా, తదితరులు పాల్గొన్నారు.

నగదురహిత వైద్యం అందించాలి

- తపస్ రాష్ట్ర అధ్యక్షుడు హనుమంతరావు



సమావేశంలో మాట్లాడుతున్న హనుమంతరావు

నల్లగొండ టౌన్, జూలై 1 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఉపాధ్యాయ, ఉద్యోగులకు వెంటనే నగదురహిత వైద్యం అందించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) రాష్ట్ర అధ్యక్షుడు హనుమంతరావు డిమాండ్ చేశారు. మంగళవారం నల్లగొండ పట్టణంలో నిర్వహించిన సభ్యత్వ నమోదులో ఆయన మాట్లాడారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు నగదు రహిత వైద్యం అందించాలని, అందుకు హెల్త్‌కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న డీఏ, పీఆర్సీలను మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ఇరుగు శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి బత్తిని భాస్కర్ గౌడ్, కోశాధికారి నంద్యాల నర్సిరెడ్డి, నాయకులు లతాకుమారి, మల్లికార్జున్, నిమ్మనగోటి రామకృష్ణ, విష్ణు, శ్రీను, మురళి, పాల్గొన్నారు.

తల్లిదండ్రులకు వేతనం సరైనదే

తల్లిదండ్రులను పట్టించుకోని ప్రభుత్వ ఉద్యోగుల జీతాల్లోంచి 10 నుంచి 15 శాతం వరకు వారి ఖాతాల్లో వేయాలన్న సీఎం రేవంత్‌రెడ్డి అభిప్రాయాన్ని అంతా సమర్థిస్తున్నారు. ఉద్యోగుల్లో కొందరు వారి తల్లిదండ్రులను సరిగా చూసుకోవడం లేదని ప్రభుత్వం దృష్టికి రావడంతోనే ఈ ప్రతిపాదన వచ్చి ఉంటుందని పలువురు అంటున్నారు. అనాదరణకు గురవుతున్న తల్లిదండ్రులకు ఆసరాగా ఉంటుందని, సీఎం ఆలోచన సరైనదేనని పేర్కొంటున్నారు. వృద్ధుల రక్షణ కోసం చేసిన చట్టాలనూ పటిష్ఠంగా అమలు చేయాలంటున్నారు.

(ఆంధ్రజ్యోతి-సూర్యాపేట టౌన్)

పట్టించుకోని వారిపై చర్యలు తీసుకోవాలి



తల్లిదండ్రులను పట్టించుకోని ప్రభుత్వ ఉద్యోగులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. వేతనాల్లో 10 నుంచి 15 శాతం కోత విధించాలన్న సీఎం అభిప్రాయం సరైందే. తల్లిదండ్రుల పోషణ బాధ్యత పిల్లలపై ఉంటుంది. అది బరువుగా కాకుండా బాధ్యతగా తీసుకోవాలి. నిర్లక్ష్యంగా వ్యవహరించే వారితో ప్రభుత్వం కఠినంగా ఉండాలి.

ఐతరాజు పద్మ, పట్టణ వాసి

చట్టాలను పటిష్ఠంగా అమలు చేయాలి



వృద్ధుల రక్షణ కోసం చేసిన చట్టాలను ప్రభుత్వాలు పటిష్ఠంగా అమలుచేయాలి. ప్రస్తుతం తల్లిదండ్రులు నిరాదరణకు గురవుతున్నారు. ప్రభుత్వం తల్లిదండ్రుల పోషణపై ప్రకటనలకు పరిమితం కాకుండా కఠినంగా వ్యవహరించాలి. ఎవరికి వారే తల్లిదండ్రులను ప్రేమగా చూసుకుంటే అనాథశరణాలయాలు, వృద్ధాశ్రమాల అవసరం ఉండదు.

వాస పల్లయ్య, నేరేడుచర్ల


వేతనాల్లో కోతను స్వాగతిస్తున్నాం



తల్లిదండ్రులను పట్టించుకోని ప్రభుత్వ ఉద్యోగుల వేతనాల్లో కోత విధించాలన్న సీఎం రేవంత్‌రెడ్డి అభిప్రాయాన్ని స్వాగతిస్తున్నాం. జన్మనిచ్చి, ఉన్నతికి కారకులైన తల్లిదండ్రులను ప్రేమిస్తేనే తరువాత తరం వీరిని గౌరవిస్తారు. తల్లిదండ్రులు ఇచ్చిన సంపద ఎంత ముఖ్యమో వారి పోషణ తీసుకోవడం అంతే ముఖ్యంగా భావించాలి.

పేర్ల మల్లమ్మ, సూర్యాపేట

ఆలనపై అవగాహన కల్పించాలి



నేటి తరానికి తల్లిదండ్రులను గౌరవించేలా, ప్రేమను పంచేలా అవగాహన కల్పించే బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉంది. తల్లిదండ్రులను అనాథశరణాలయాలకు వదిలేసే సంస్కృతి పోయేలా ప్రభుత్వాలు ప్రజలకు అవగాహన కల్పించాలి. తల్లిదండ్రుల పోషణ బాధ్యత వారసులపై ఉంది.

చిత్తలూరి లింగయ్య, సూర్యాపేట

గోపాలమిత్ర గోడు వినేదెవరు?

● 10 నెలలుగా అందని వేతనం

గ్రామీణ ప్రాంతాల్లోని రైతులకు సకాలంలో పశు వైద్య సేవలు అందిస్తున్న గోపాలమిత్రల పరిస్థితి దయనీయంగా మారింది. పశువైద్యశాలలు అందుబాటులో లేని ప్రాంతాల్లో రైతుల ముంగిట్లో అత్యవసర సేవలు అందిస్తున్నారు. వారికి 10 నెలలుగా వేతనాలు రాకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారింది. నిత్యం గ్రామాల్లో తిరుగుతూ క్షేత్రస్థాయిలో పాడి రైతులకు సేవలు అందించడంతో పాటు ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి, సామాజిక సంక్షేమ కార్యక్రమాల్లో సైతం గోపాలమిత్రలు భాగస్వాములవుతున్నారు. కానీ వీరి గోడును ఎవరూ వినడం లేదు.

(ఆంధ్రజ్యోతి-కొండమల్లేపల్లి)



పశు వైద్యశిబిరంలో సేవలు అందిస్తున్న గోపాలమిత్ర

అధికపాల దిగుబడిని ఇచ్చే ముర్రా జాతి గేదెలు, జెర్సీ, పుంగనూరు, ఒంగోలు గిత్తల సంతతి పెంపు కోసం కృత్రిమ గర్భాధారణ చికిత్సలు అందించడంలో గోపాలమిత్రలు కీలకపాత్ర పోషిస్తున్నారు. ఏ గ్రామంలోనైనా గేదెలు, పశువులు కానీ ఎదకు వచ్చినప్పుడు ఆ రైతులు గోపాలమిత్రలకు ఫోన్‌చేస్తే ఇంటికి వెళ్లి కృత్రిమ గర్భధారణ ద్వారా మేలు రకమైన జాతి సంతానం కలిగేలా చేయడం గోపాలమిత్ర నియామక ఉద్దేశం. గ్రామీణ ప్రాంతాల్లో తిరుగుతూ రైతులను చైతన్యవంతులను చేసి పశువుల సంతతిని పెంచడానికి సహకారం అందిస్తారు. వ్యాక్సినేషన్, డీవార్మింగ్ వంటి కార్యక్రమాల్లో గోపాలమిత్రల సేవలను వినియోగించుకుంటున్నారు. ప్రతి నెలా దాదాపు 100 నుంచి 120 పశువులకు కృత్రిమ గర్భాధారణకు చికిత్స చేయాల్సి ఉంటుంది. అదేవిధంగా మేకలు, గొర్రెలకు కూడా ప్రాథమిక వైద్యం అందిస్తుంటారు. అలాగే పశువులకు టీకాలు, నట్టలు, గాలి కుంటు వ్యాధి నివారణకు టీకాలు వేయడంలో గోపాలమిత్రులు కీలకంగా వ్యవహరిస్తుంటారు. ప్రస్తుతం ఒక్కొక్కరికీ గౌరవ వేతనంగా రూ.11,000 చెల్లిస్తున్నారు.

లక్ష్యాన్ని చేరుకోకుంటే..

పశువుల సంఖ్య మేరకు గోపాలమిత్రలకు కృత్రిమ గర్భధారణ చికిత్సను నెలకు 100 నుంచి 120 వరకు చేయాల్సి ఉంటుంది. గ్రామీణ ప్రాంతాలు కావడంతో పాడి రైతులు సహజ గర్భధారణకు ప్రాధాన్యమిస్తుంటారు. దీంతో కొంతమంది గోపాల మిత్రలు లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నారు. ఇవే కారణంగా చూపుతూ అధికారులు అంతంతమాత్రంగా ఉన్న గోపాలమిత్రుల వేతనాల్లో కోతలు విధిస్తున్నారు. వచ్చే కొద్దిపాటి వేతనంతో ఎలా బతకాలంటూ వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాదాపు 10 నెలల వేతనాలు చెల్లించకపోవడంతో అప్పులు చేసి కుటుంబాన్ని పోషించాల్సిన పరిస్థితి నెలకొందని వాపోతున్నారు.

అప్పు చేసి కుటుంబ పోషణ



మాకు 10 నెలలుగా జీతం రాలేదు. దీంతో కుటుంబపోషణ భారంగా మారింది. అప్పులు చేసి కుటుంబాన్ని పోషించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్నాం. ఇప్పటికైనా బకాయి వేతనాలు చెల్లించడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలి.

పంది వెంకటయ్య, గోపాలమిత్ర చింతకుంట్ల

నాకే ఆరు నెలలకు జీతం వచ్చింది

జిల్లా అధికారిని నేనే అయినా, డ్రాయింగ్ పవర్(పే బిల్) చేసే అధికారం నాకు లేదు. నాకే ఆరు నెలలకు జీతం వచ్చింది. ఏదైనా ఉంటే గోపాలమిత్రలనే అడగండి. వారే హెడ్ ఆఫీస్ నుంచి సమాచారం తెలుసుకుంటారు.

రాజశేఖర్, ఈవో, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

అకౌంట్స్ తప్పుతో ఆలస్యం

వీఆర్వో బడ్జెట్ రిలీజ్ ఆర్డర్‌లో తప్పు జరగడంతో ఆలస్యమవుతోంది. జిల్లా ట్రెజరర్ ఆఫీసర్‌కు ప్రతిపాదనలు పెట్టాం. అప్రూవల్ రాగానే డైరెక్టర్ ద్వారా బిల్ పాస్ చేయించి 10 నుంచి 15 రోజుల్లోగా గోపాలమిత్రలకు వేతనాలు అందేలా చర్యలు తీసుకుంటాం.

శ్రావణ్‌కుమార్, ఇన్‌చార్జి డీడీ, హైదరాబాద్

చిట్టీలు, అధిక వడ్డీల పేరిట రూ.1.50కోట్లు వసూలు

మిర్యాలగూడ అర్బన్, జూలై 1 (ఆంధ్రజ్యోతి): చిట్టీల వ్యాపారం నిర్వహిస్తూ, అధిక వడ్డీ ఇస్తామంటూ అప్పు తీసుకుని రూ.1.50కోట్లు సొంతానికి వాడుకున్న నిర్వాహకుడిని, దివాళా పిటీషన్ (ఐపీ) పెట్టేందుకు సహకరించిన మరో ముగ్గురిని నల్లగొండ జిల్లా మిర్యాలగూడ టూటౌన్ పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ సోమనర్సయ్య ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. దామరచర్ల మండలం బొత్తలపాలెం గ్రామానికి చెందిన కటకం సైదిరెడ్డి కొన్నేళ్లుగా పట్టణంలోని శాంతినగర్‌లో ఓ అద్దె ఇంట్లో నివాసం ఉంటూ బియ్యం వ్యాపారం చేస్తూ స్థానికులకు సన్నిహితంగా మెలిగేవాడు. దీంతోపాటు అనుమతి లేకుండా సంతోష్‌నగర్, శాంతినగర్, రెడ్డికాలనీల్లో రూ.5లక్షల నుంచి రూ.10లక్షల విలువైన చిట్టీ వ్యాపారం నడుపుతున్నాడు. 42మంది వినియోగదారుల నుంచి వసూలు చేసిన చిట్టీ డబ్బులతోపాటు మరికొంతమందికి అధిక వడ్డీ ఆశ చూపి తీసుకున్న నగదు మొత్తం రూ.1.50కోట్లు వారికి చెల్లించాల్సి ఉంది. తీసుకున్న అప్పు, చిట్టీల డబ్బు చెల్లింపును ఏడాదిగా వాయిదా వేస్తున్నాడు. ఈ నేపథ్యంలో జూన్ 17వ తేదీన శాంతినగర్‌లో ఉంటున్న సైదిరెడ్డి ఇంటికి తాళం వేసి ఉండటం, ఫోన్ స్విచ్ ఆఫ్‌లో ఉండటంతో బాధితులు జూన్ 24వ తేదీన పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమకు సైదిరెడ్డి రూ.1.50కోట్లు చెల్లించాల్సి ఉందని, ఈ విషయమై గతంలో ప్రశ్నించినపుడు తమను బెదిరించాడని ఫిర్యాదులో పేర్కొన్నారు.

దివాళా పిటీషన్ పెట్టేందుకు వచ్చి...

కోర్టులో దివాళా పిటీషన్ దాఖలు చేసేందుకు న్యాయవాదిని సంప్రదించే క్రమంలో సైదిరెడ్డి స్థానికుల కంటపడకుండా తప్పించుకు తిరుగుతున్నాడు. స్థానిక శ్రీమన్నారాయణ ఫంక్షన్‌హాల్ సమీపంలో ఓ వ్యక్తి అనుమానాస్పదంగా సంచరిస్తున్నట్లు సమాచారం రావడంతో ఎస్‌ఐ హరీ‌ష్‌రెడ్డి సిబ్బందితో అక్కడికి వెళ్లగా పారిపోయేందుకు యత్నించిన సైదిరెడ్డిని అదుపులోకి తీసుకున్నట్లు సీఐ తెలిపారు. సైదిరెడ్డి నుంచి 46చిట్టీ పుస్తకాలు, రూ.72 లక్షలు అప్పు ఉన్నట్లుగా నిర్ధారించే 50ప్రామిసరీ నోట్లు స్వాధీనం చేసుకున్నారు. ఐపీ దాఖలు చేసేందుకు శాంతినగర్‌కాలనీకి చెందిన సైదిరెడ్డి సోదరుడు కటకం వెంకట్‌రెడ్డి, ముత్తిరెడ్డికుంటకు చెందిన మామిళ్ల వెంకన్న, రాంనగర్‌కు చెందిన గుణగంటి జానయ్య, మరో ఇద్దరు సహకరించినట్లు విచారణలో తెలుసుకున్నారు. సైదిరెడ్డి, వెంకటరెడ్డి, వెంకన్న, జానయ్యలను అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించామని, మరో ఇద్దరు పరారీలో ఉన్నారని ఎస్‌ఐ తెలిపారు. డీఎస్పీ రాజశేఖర్‌రాజు సారథ్యంలో కేసు విచారణ కొనసాగుతోందన్నారు. విలేకరుల సమావేశంలో ఎస్‌ఐలు రాంబాబు, హరీ‌ష్‌రెడ్డి పాల్గొన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న సీఐ సోమనర్సయ్య, చిత్రంలో పట్టుబడ్డ నిందితులు

విద్యుదాఘాతానికి గురైన రైతు

సకాలంలో సీపీఆర్ చేసిన 108 సిబ్బంది

వేములపల్లి, జూలై 1 (ఆంధ్రజ్యోతి) : విద్యుదాఘాతానికి గురై అపస్మారక స్థితిలోకి వెళ్లిన రైతు ప్రాణాలను 108 వాహన సిబ్బంది సీపీఆర్ చేసి కాపాడారు. ఈ సంఘటన నల్లగొండ జిల్లా వేములపల్లి మండల కేంద్రం శివారులో మంగళవారం జరిగింది. బాధిత రైతు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మాడ్గులపల్లి మండలం ఇస్కబాయిగూడెం గ్రామానికి చెందిన రైతు వల్లపుదాసు చంద్రయ్య వేములపల్లి గ్రామ శివారులోని తన పొలంలోని బోరుబాయి వద్ద మోటార్ బిగిస్తుండగా విద్యుదాఘాతానికి గురై పడిపోయాడు. సమీపంలోని రైతు మంచికంటి వెంకట్‌రెడ్డి గమనించి ఫోన్ ద్వారా 108 వాహన సిబ్బందికి, వారి కుటుంబసభ్యులకు తెలిపారు. వెంటనే అక్కడికి చేరుకున్న 108 సిబ్బంది వెలిజాల సైదులు, పగిళ్ల జానకిరాములు అపస్మారక స్థితిలో ఉన్న చంద్రయ్యకు సీపీఆర్ అందించగా స్పృహలోకి వచ్చాడు. వెంటనే అతడిని 108 వాహనంలో మెరుగైన వైద్య చికిత్స కోసం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. సకాలంలో చంద్రయ్యకు ప్రథమ చికిత్స అందించి ప్రాణాలను కాపాడిన 108 సిబ్బందిని వారి కుటుంబసభ్యులు, రైతులు అభినందించారు.



రైతు చంద్రయ్యను 108 వాహనంలో ఏరియా ఆసుపత్రికి తరలిస్తున్న సిబ్బంది

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

సూర్యాపేట క్రైం, జూలై 1 (ఆంధ్రజ్యోతి) : సూర్యాపేట జిల్లా కేంద్రంలో అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి చెందాడు. పట్టణ పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం చివ్వెంల మండలం గాయంవారి గూడెం గ్రామానికి చెందిన గంట యోగి(21) సూర్యాపేట పట్టణంలోని కీర్తి ఎలక్ట్రానిక్స్‌లో సేల్స్‌మన్‌గా పనిచేస్తున్నాడు. సోమవారం సూర్యాపేటకు వచ్చిన యోగి పనికి వెళ్లకుండా పట్టణానికి చెందిన ఓ యువతితో విద్యానగర్‌లో గతంలోనే అద్దెకు తీసుకున్న గదికి వెళ్లాడు. కాసేటికి తర్వాత సదరు యువతి గది నుంచి బయటకువెళ్లింది. సాయంత్రం ఇంటికి వచ్చిన యువతి ఎంత పిలిచినా స్పందన లేకపోవడంతో చుట్టుపక్కల వారిని పిలిచింది. తలుపులు విరగ్గొట్టి చూడా గదిలో ఉరేసుకుని మృతి చెంది కనిపించాడు. కాగా తన కుమారుడు యోగి మృతిపై అనుమానాలున్నాయని ఆయన తండ్రి కనకయ్య ఫిర్యాదు చేసినట్లు ఎస్‌ఐ ఆంజనేయులు తెలిపారు. ఫిర్యాదులో యువతితో పాటు అక్షయ్, దినేష్ అనే ఇద్దరిపై అనుమానం వ్యక్తం చేశాడన్నారు. ఆ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్‌ఐ ఆంజనేయులు తెలిపారు.



యోగి మృతదేహం

విద్యుదాఘాతంతో దున్న మృతి

ఆలేరు రూరల్, జూలై 1 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రిభువనగిరి జిల్లా ఆలేరు మండలం కొనులపాకలో విద్యుదాఘాతానికి గురై దున్న మృతి చెందింది. గ్రామానికి చెందిన రైతు పారుపల్లి భాస్కర్‌రెడ్డి వ్యవసాయ పనుల కోసం, బ్రీడింగ్ కోసం సుమారు రూ.లక్ష విలువైన దున్నను కొనుగోలు చేశారు. రోజు మాదిరిగా వ్యవసాయ బావి వద్ద గడ్డి మేస్తున్న క్రమంలో విద్యుదాఘాతానికి గురై దున్న మృతి చెందింది. విద్యుత్ అధికారులు రైతుల సమక్షంలో పశువైద్యాధికారి పీ శ్రీనివాస్ పంచనామా నిర్వహించారు. దున్నను కోల్పోయి ఆర్థికంగా నష్టపోయిన తనను ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు భాస్కర్‌రెడ్డి కోరారు.

పాఠశాలలో సీసీకెమెరాలు చోరీ

చిలుకూరు, జూలై 1 (ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం రాత్రి సీసీకెమెరాలు చోరీకి గురయ్యాయి. మంగళవారం ఉదయం పాఠశాలకు వచ్చిన ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్‌రెడ్డి సీసీకెమెరాలు దొంగతనం జరిగిన విషయం గమనించి స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదుచేశారు. ఇప్పటికే రెండుసార్లు సీసీ కెమెరాలను గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారన్నారు. పాఠశాలలో సీసీకెమెరాలు దొంగతనం జరిగిన ప్రాంతాన్ని ఏఎస్‌ఐ వెంకటేశ్వర్లు పరిశీలించారు.

వేర్వేరు ప్రమాదాల్లో నలుగురు మృతి

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వేర్వేరు ప్రమాదాల్లో నలుగురు మృతి చెందారు. యాదాద్రి జిల్లా మోత్కూరు మండలంలో బండరాయి మీద పడి కార్మికుడు, నీటి సంపులో పడి కోదాడలో బాలుడు, మఠంపల్లిలో వేములూరు ప్రాజెక్టులో పడి యువకుడు మృతి చెందారు.

మోత్కూరు, జూలై 1 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రిభువనగిరి జిల్లా మోత్కూరు మునిసిపాలిటీ పరిధిలోని బుజిలాపురం గ్రామంలో బండరాయి మీద పడి యువకుడు మృతి చెందాడు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం మోత్కూరు కాశవాడకు చెందిన నాగుల్ మీరా అలియాస్ ఎస్‌కె.సలీం(30) మంగళవారం రోజు మాదిరే రాతి కడీలు కొట్టడానికి వెళ్లాడు. రాతి కడీలు కొడుతుండగా పెద్ద బండరాయి అతడిపై పడి తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితికి వెళ్లాడు. అతడిని 108 వాహనంలో మోత్కూరు పీహెచ్‌సీకి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించారు. అక్కడ డాక్టర్లు పరీక్షించి అప్పటికే మృతి చెందాడని ధ్రువీకరించారు. సలీంకు భార్య, ముగ్గురు చిన్నపిల్లలు ఉన్నారు. అతడి మృతితో కాశవాడలో విషాదఛాయలు అలుముకున్నాయి. సలీం కుటుంబానికి ప్రభుత్వం రూ.10 లక్షలు ప్రమాద బీమా చెల్లించి, అతడి కుటుంబాన్ని ఆదుకోవాలని తురక కాశ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బడేసాబ్ డిమాండ్ చేశారు. భువనగిరి ఏరియా ఆస్పత్రి వద్ద నాగుల్‌మీరా మృతి పట్ల సంతాపం తెలిపి, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట సంఘం జిల్లా ఇన్‌చార్జి షేక్ కరీం, జహంగీర్, జానీ, గోరె మియా, లాల్ మహమ్మద్, సల్మాన్ ఆయన వెంట ఉన్నారు.



సలీం(ఫైల్‌ఫోటో

యువకుడి మృతదేహం లభ్యం

మఠంపల్లి, జూలై 1 (ఆంధ్రజ్యోతి) : సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలోని యాతవాకిళ్ల గ్రామశివారులోని వేములూరు వాగులో సోమవారం రాత్రి గల్లంతైన యువకుడు మృతి చెందాడు. అతడి మృతదేహం మంగళవారం ఉదయం లభ్యమైంది. సీఐ చరమందరాజు, ఎస్‌ఐ బాబులు తెలిపిన వివరాల ప్రకారం నేరేడుచర్ల మండలం పీర్లగూడెం గ్రామానికి చెందిన షేక్ ఉస్మాన్(35) వారం రోజుల నుంచి వేములూరు వాగు ప్రాజెక్టులో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్నారు. సోమవారం సాయంత్రం ప్రాజెక్టులోని గేట్ మరమ్మతులు చేస్తుండగా ప్రమాదవశాత్తు వాగులో పడి గల్లంతయ్యాడు. పోలీసులు ప్రత్యేక గజ ఈతగాళ్లను రప్పించి సోమవారం రాత్రి పొద్దుపోయే వరకు, తిరిగి మంగళవారం ఉదయం గాలించగా ఉస్మాన్ మృతదేహం లభించింది. హుజూర్‌నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.



షేక్ ఉస్మాన్(ఫైల్‌ఫొటో)

విద్యుదాఘాతంతో ఎలక్ట్రీషియన్..

దేవరకొండ, జూలై 1 (ఆంధ్రజ్యోతి) : నల్లగొండ జిల్లా దేవరకొండ మండలంలో విద్యుదాఘాతంతో ఎలక్ట్రీషియన్ మృతి చెందాడు. మంగళవారం దేవరకొండ సీఐ నర్సింహులు తెలిపిన వివరాల ప్రకారం గొట్టిముక్కలకు చెందిన విక్రమాచారి(28) ఎలక్ట్రీషియన్‌గా పని చేస్తున్నాడు. సోమవారం రాత్రి ఇంటి ముందు ఉన్న నీటి సంపు మోటర్ పైపు ఊడింది. గమనించిన ఆయన ఆ పైపును మోటార్‌కు బిగిస్తుండగా విద్యుదాఘాతానికి గురై తీవ్రగాయాల పాలయ్యాడు. గమనించిన కుటుంబ సభ్యులు దేవరకొండ ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. విక్రమాచారికి భార్య ఉంది. దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు సీఐ తెలిపారు. విక్రమాచారి అన్న గణేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. విక్రమచారి మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ మంగళవారం ఉదయం సందర్శించి, నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఆయన ఓదార్చారు.

నీటిసంపులో పడి బాలుడి మృతి

కోదాడ రూరల్, జూలై 1 (ఆంధ్రజ్యోతి) : సూర్యాపేట జిల్లా కోదాడ మండలంలో నీటి సంపులో పడి 20 నెలల బాలుడు మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం శ్రీపాద గోపి, నాగేశ్వరి దంపతుల ఏకైక కుమారుడు శ్రీపాద మహాదేవ్ అలియాస్ లక్కీ మంగళవారం ఉదయం తల్లి నాగేశ్వరి పాలిచ్చి నిద్రలోకి జారుకుంది. అరగంట తర్వాత నిద్రనుంచి లేచి చూసే సరికి కుమారుడు కనిపించలేదు. దీంతో నాగేశ్వరి ఇళ్లు, చుట్టుపక్కలా వెతికింది. ఈ క్రమంలో సంపులో చూసే సరికి పిల్లవాడు కనిపించాడు. వెంటనే బయటికి తీసి, ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే బాలుడు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. బాలుడి తండ్రి కార్పెంటర్‌గా జీవనం సాగిస్తున్నాడు.



బాలుడి మృతదేహం

కల్వర్టు గోడను ఢీకొట్టిన బస్సు



ప్రమాదంలో దెబ్బతిన్న ప్రైవేట్ బస్సు

కట్టంగూరు, జూలై 1 (ఆంధ్రజ్యోతి) : నల్లగొండ జిల్లా కట్టంగూరు మండలంలో అదుపుతప్పిన బస్సు డివైడర్‌ను ఢీకొట్టడంతో నలుగురికి గాయాలయ్యాయి. అయిటిపాముల గ్రామశివారులోని హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై మంగళవారం తెల్లవారుజామున ఈ ఘటన జరిగింది. హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు అయిటిపాముల శివారులో అదుపుతప్పి జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న రేలింగ్‌ను ఢీకొట్టడంతో పాటు కల్వర్టును ఢీకొట్టింది. ప్రమాదంలో బస్సు ముందుభాగం నుజ్జయ్యింది. ఈ ఘటనలో బస్సులో ప్రయాణిస్తున్న సత్యవతి, లక్ష్మి, గణపతిరెడ్డిలతో పాటు మరో ఇద్దరికి స్వల్పగాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 వాహనంలో నార్కట్‌పల్లి సమీపంలోని కామినేని ఆస్పత్రికి తరలించారు.

మద్యం మత్తులో కత్తితో దాడి

నేరేడుచర్ల, జూలై 1 (ఆంధ్రజ్యోతి) : మద్యం మత్తులో సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం చింతలచెర్వులో ఓ యువకుడు దాడికి పాల్పడ్డాడు. ఎస్‌ఐ రవీందర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సోమవారం రాత్రి నేరేడుచర్ల పట్టణంలోని చింతబండలో మురళి తన కుమార్తెకు శుభకార్యం చేస్తున్నాడు. శివ మద్యం తాగి పాతగొడవలను దృష్టిలో పెట్టుకొని శుభకార్యానికి పిలువకపోయినా వెళ్లి మురళిపై కత్తితో దాడి చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు. మురళి చేతికి తీవ్ర గాయం కావడంతో వెంటనే అతడిని ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. బాధితుడు మురళి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని, శివ పరారీలో ఉన్నాడని తెలిపాడు.

కోతుల దాడిలో వృద్ధురాలికి గాయాలు

భూదాన్‌పోచంపల్లి, జూలై 1 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రిభువనగిరి జిల్లా భూదాన్‌పోచంపల్లి పట్టణంలో కోతుల దాడిలో వృద్ధురాలు గాయపడింది. 10వ వార్డుకు చెందిన ఒంటరి వృద్ధురాలు జింకల వెంకటమ్మ ఇంట్లోకి మంగళవారం సాయంత్రం కోతులు ప్రవేశించాయి. దీంతో ఆమె ఇంటి బయటకు వచ్చే క్రమంలో ఒక్కసారిగా పడిపోయింది. దీంతో ఆమె తుంటి ఎముక విరిగి గాయాలయ్యాయి. ఆమె కేకలు వేయడంతో ఇరుగుపొరుగువారు వచ్చి కోతులను వెళ్లగొట్టారు. ఆమె మెడ భాగంలో కొన్నిగాయాలయ్యాయి. వెంటనే చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు.



కోతుల దాడిలో గాయపడ్డ వెంకటమ్మ

మునిసిపల్ తాజా మాజీ చైర్మన్ భవనం కూల్చివేత

చండూరు, జూలై 1 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా చండూరు మునిసిపల్ తాజా మాజీ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్నకు చెందిన నిర్మాణంలో ఉన్న భవనాన్ని మునిసిపల్ అధికారులు మంగళవారం కూల్చివేశారు. మునిసిపల్ కమిషనర్ మల్లేశం మాట్లాడుతూ భవనానికి అనుమతులు లేకపోవడంతో కూల్చివేశామన్నారు. భవన యజమాని హైకోర్టు, ఆర్డీఎంలో వేసిన పిటిషన్లను కోర్టులు కొట్టివేశాయని అందుకే కూల్చి వేశామన్నారు. అదేవిధంగా మరో నిర్మాణానికి కూడా అనుమతులు లేవని, కూల్చివేతకు అనుమతి రాగానే చర్యలు తీసుకుంటామన్నారు. అనుమతులు లేకుండా ఎలాంటి నిర్మాణాలు చేపట్టినా చర్యలు తప్పవని హెచ్చరించారు.

సమాచారం ఇవ్వకుండా కూల్చారు

ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, తానులేని సమయంలో తన ఇంటి నిర్మాణాన్ని అక్రమంగా కూల్చివేశారని మునిసిపల్ తాజా మాజీ చైర్మన్ తోకల చంద్రకళవెంకన్న ఆరోపించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ తాను బీసీననే కారణంతోనే తన ఎదుగుదలను చూసి ఓర్వలేక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కక్షగట్టి భవనాన్ని కూల్చి వేయించారన్నారు. తన భవనానికి పక్కనే ఉన్న ఎమ్మెల్యే సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి గృహ నిర్మాణానికి అనుమతులు తెచ్చుకుని అక్రమ వ్యాపార సముదాయం నిర్మిస్తుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. చండూరులో నిర్మిస్తున్న రోడ్డు పూర్తిగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్నారని, అన్నిచోట్లా ఒకేవిధంగా నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. తాను పార్టీలో చేరనందుకే కక్షగట్టి ఇలాంటి బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. తనకు జరిగిన అన్యాయాన్ని ప్రజలు గమనిస్తున్నారని న్యాయం కోసం కోర్టును ఆశ్రయిస్తానని తెలిపారు.



భవన నిర్మాణాన్ని కూల్చివేస్తున్న మునిసిపల్ అధికారులు

సైబర్ మోసాలతో జాగ్రత్తగా ఉండాలి



పోగొట్టుకున్న సెల్‌ఫోన్లు చూపుతున్న యజమానులు

సూర్యాపేట క్రైం, జూలై 1 (ఆంధ్రజ్యోతి) : సైబర్ మోసగాళ్ల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని సూర్యాపేట రూరల్ సీఐ గురుకుల రాజశేఖర్ అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ కొత్తపల్లి నర్సింహ ఆదేశాల మేరకు జిల్లా పరిధిలో వివిధ సందర్భాల్లో పోగొట్టుకున్న సుమారు రూ.25లక్షల విలువైన 112 సెల్‌ఫోన్లను రికవరీ చేసి యజమానులకు అప్పగించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రస్తుతం ఫోన్ల ద్వారా అన్నిబ్యాంకుల లావాదేవీలు జరుగుతున్నాయన్నారు. బ్యాంకు, వ్యక్తిగత వివరాలు గుర్తు తెలియని వ్యక్తులకు తెలపవద్దన్నారు. ఫోన్లలో ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతా వివరాలు, వ్యక్తిగత ఫొటోలు, పాస్‌వర్డ్ నమోదు చేస్తున్నారన్నారు. ఈ విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఒకవేళ ఫోన్ పోతే వెంటనే సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలన్నారు. జిల్లాలో ఈ ఏడాది 1,130 ఫోన్లు పోగా సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేయగా, ప్రస్తుతానికి 510 ఫోన్లను రికవరీ చేశామన్నారు. కార్యక్రమంలో ఐటీకోర్ ఆర్ఎస్‌ఐ రాజశేఖర్ ఐటీకోర్ సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు అందుబాటులో ఇంటి నిర్మాణ సామగ్రి



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో కృష్ణారెడ్డి

భువనగిరి రూరల్, జూలై 1(ఆంధ్రజ్యోతి): పేదోల్లకు సొంతింటి కళ సాకారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సామగ్రిని అందుబాటులో ఉంచాలని అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని ఆర్డీవో ఎం.కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం కార్యాలయంలో అధికారులు, వ్యాపారులు, తాపీ మేస్త్రీలతో సమావేశం నిర్వహించారు. మండలంలో 743 పట్టణంలో 580 ఇండ్లు మంజూరయ్యాయని నిర్మాణాలకు సిమెంట్, స్టీల్‌తో పాటు ఇటుక, గనేట్ ధరలు అందుబాటులో ఉంచాలని, తాపీ మేస్త్రీలు కూడా లాభార్జన ఆశించకుండా పేదలకు ఇండ్ల నిర్మాణం పూర్తి చేసే విధంగా చూడాలన్నారు. సమావేశంలో డీఏవో మందడి ఉపేందర్ రెడ్డి, మునిసిపల్ కమిషనర్ రామలింగం, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో దినకర్, ఎస్ఐలు లక్ష్మీనారాయణ, అనిల్‌కుమార్, పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్, మాజీ కౌన్సిలర్లు పడిగెల ప్రదీప్, నర్సింహ, కృష్ణ పాల్గొన్నారు.

కొనసాగుతున్న పట్టణ ప్రణాళిక

భువనగిరి టౌన్, జూలై 1 (ఆంధ్రజ్యోతి): పట్టణ ప్రణాళిక భువనగిరి మునిసిపాలిటీ పరిధిలో కొనసాగుతోంది. 30వ రోజు మంగళవారం 2, 12, 27, 34వ వార్డులలో నిర్వహించిన పారిశుధ్య కార్యక్రమాలను కమిషనర్ జి రామలింగం పరిశీలించి మాటాడారు.

అక్కన్న, మాదన్న ఆలయాలకు మహర్దశ



అక్కన్న మాదన్న ఆలయాల్లోని వేణుగోపాల స్వామి మండపం

- టూరిజం, ఆర్కిటెక్చర్ నిపుణులతో ఎమ్మెల్యే సమీక్షతో చిగురిస్తున్న ఆశలు
- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

బీబీనగర్, జూలై 1 (ఆంధ్రజ్యోతి): అలనాటి చారిత్రక నేపథ్యానికి శిల్పకళ నైపుణ్యానికి నిలువెత్తు చిహ్నాలు అక్కన్న మాదన్న ఆలయాలు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం మహాదేవ్‌పూర్ గ్రామంలో కొలువై ఉన్న చారిత్రక నిర్మాణాలకు మహర్దశ పట్టనుంది గత చరిత్ర వైభవాన్ని చాటి చెప్పేలా అక్కన్న మాదన్న ఆలయాలకు మంచి రోజులు రాబోతున్నాయి. అద్భుత రాతి కట్టడాలు, శతాబ్దాల ప్రాచీన నేపథ్యం కలిగిన ఇక్కడి ఆలయాలను పర్యాటకంగా అభివృద్ధి చేయాలనే ప్రజల చిరకాల వాంఛ నెరవేరబోతుంది.

వీటిపై ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. ఈ మేరకు సోమవారం ఆలయాల ప్రాంగణంలో తెలంగాణ పర్యాటక శాఖ జీఎం ఉపేందర్‌రెడ్డి, తెలంగాణ దేవాలయాల ఆర్కిటెక్చర్ బండారు శ్రీనివాస్ గుప్తాతో కలిసి చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సమీక్ష జరిపారు. నెలరోజుల్లో అభివృద్ధి ప్రణాళికను సిద్ధం చేయాలని నిర్ణయించారు. దీంతో ఇక్కడి ఆలయాలు ఆధ్యాత్మికంగానే కాకుండా పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దేందుకు అడుగులు పడుతున్నాయి. ఎంతో ఘన చరిత్ర కలిగిన అక్కన్న మాదన్న ఆలయాల ప్రాశస్త్యం ప్రపంచానికి చాటి చెప్పే మంచి రోజులు రానున్నాయి.

కాకతీయుల కాలంలో 600సంవత్సరాల క్రితం నిర్మించినవిగా చరిత్రకారులు చెబుతున్నారు. ఈ ఆలయాలు కాల క్రమేణ శిథిలావస్థకు చేరి 400 సంవత్సరాల క్రితం వరకు మట్టి దిబ్బలుగా ఉండేవి. కాగా నిజాం తానీషా ఆస్థానంలో మంత్రిగా, సేనాధిపతిగా పనిచేసిన అక్కన్న మాదన్న సోదరులు ఈ ప్రాంతంలో ఉన్న మట్టి దిబ్బలను పూర్తిగా తొలగించి ఆలయాలను పునర్నిర్మించి విగ్రహాలను ప్రతిష్ఠించారు. అదే సమయంలో భద్రాచలంలో కంచర్ల గోపన్న (రామదాసు)రామాలయ నిర్మాణం ప్రజల కప్పంతో నిర్మించినందుకు తానీషా రామదాసును బందీఖానా చేయగా, మాదన్నలు ఇక్కడి ఆలయాల నిర్మాణాలను మధ్యలోనే వదిలేసినట్లు ఆలయ చరిత్ర చెబుతుంది. అందుకే ఇక్కడి ఆలయాలు అక్కన్న మాదన్న దేవాలయాలుగా పిలుస్తున్నారు.

శిథిలమవుతున్న కట్టడాలు..

మహాదేవ్‌పూర్‌లోని చారిత్రక కట్టడాలను పట్టించుకునేవారు లేక శిథిలావస్థకు చేరుకున్నాయి. శివపార్వతులు కొలువై ఉన్న రెండు మండపాల వెనుక భాగంలో రాతి స్తంభాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తే చారిత్రక శిల్ప కళ సంపదను పరిరక్షించడంతో పాటు పర్యాటకుల ద్వారా ప్రభుత్వానికి ఆలయానికి ఆదాయం వచ్చే అవకాశం ఉంది.

సినిమా షూటింగ్‌లకు ప్రసిద్ధి..

ఎంతో చారిత్రక నేపథ్యం కలిగిన అక్కన్న మాదన్న ఆలయాలు సినిమా షుటింగ్‌లు, టీవీ సీరియల్స్ ప్రైవేటు ఆల్బమ్స్‌చిత్రీకరణకు ప్రసిద్ధి చెందాయి. పౌరాణిక, చారిత్రక, ఆధ్యాత్మికతతో కూడిన సినిమాలు ఈ ఆలయాల్లో ఎక్కువగా చిత్రీకరిస్తారు. అందులో జగపతిబాబు నటించిన పెదబాబు సినిమా 50శాతం ఇక్కడే చిత్రీకరించారు. శ్రీకాంత్ హీరోగా శ్రీకృష్ణదేవరాయుల జీవిత చరిత్ర కథాంశంతో రూపొందించిన దేవరాయ సినిమాను ఇక్కడే చిత్రీకరించారు. వీటితో పాటు బతుకమ్మ పాటల చిత్రీకరణ, జానపద గీతాలను ఇక్కడ చిత్రీకరించారు.

పురావస్తు శాఖకు అప్పగించాలి..

ప్రస్తుతం అక్కన్న మాదన్న ఆలయాలు శిథిలావస్థకు చేరాయి. చారిత్రక అవశేషాలు ప్రాచీన సంపదను సంరక్షించి భావి తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. వీటిని సం రక్షించే బాధ్యతను పురావస్తు శాఖకు అప్పగించి నిర్వహణకు కావాల్సిన నిధులు కేటాయించాల్సిన అవసరం ఉంది.

పర్యాటక అభివృద్ధికి కృషి



వందల సంవత్సరాల చరిత్ర కలిగిన అక్కన్న, మాదన్న ఆలయాలను ఆధ్యాత్మికంగా పర్యాటకంగా అభివృద్ధి చేస్తాం. ఈ మేరకు రెండు రోజుల క్రితం తెలంగాణ పర్యాటక శాఖ, జీఎంతో పాటు దేవాలయాల ఆర్కిటెక్చర్, కన్సల్టెన్సీ నిపుణులతో పర్యాటక అభివృద్ధి కోసం సమీక్ష నిర్వహించాం. ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా అభివృద్ధిచేసేందుకు అవసరమైన ప్రణాళికను సంబంధిత అధికారులు నెల రోజుల్లో రూపొందిస్తారు.పర్యాటకం అభివృద్ధిపై సీఎం రేవంత్‌రెడ్డి ఎంతో ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లాలోని అక్కన్న మాదన్న ఆలయాలతో పాటు మరికొన్ని ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నా.

- కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే, భువనగిరి

కళ్లు చెదిరే నిర్మాణ శైలి..

సుమారు 4.25ఎకరాల విస్తీర్ణంలో ఈ ఆలయం ఉంది. ఈ ఆలయ నిర్మాణ శైలి అబ్బురపరుస్తోంది. మూడు మండపాలతో ఆలయ నిర్మాణాలను పూర్తిగా రాతితో నిర్మించారు. టన్నుల కొద్ది బరువు గల బండరాళ్లపై కళాకృతులు చెక్కి ఆలయాలను నిర్మించిన తీరు అప్పటి నైపుణ్యానికి అద్దం పడుతోంది. ఎంతో చరిత్ర కలిగిన ఆలయాన్ని ప్రభుత్వాలు పట్టించుకోనందున నిరాదరణకు గురవుతున్నాయి.



అక్కన్న మాదన్న ఆలయాలలో శిల్పకళా నైపుణ్యం

సాగర్ సమాచారం

పూర్తిస్థాయి నీటి మట్టం	590.00 అడుగులు
టీఎంసీలు	312.0450
ప్రస్తుత నీటి మట్టం	514.70 అడుగులు
టీఎంసీలు	139.7888
ఎడమకాల్వకు నీటి విడుదల	నిల్
కుడికాల్వకు	నిల్
విద్యుత్ కేంద్రం ద్వారా	నిల్
క్రస్ట్ గేట్ల ద్వారా	నిల్
ఎస్ఎల్‌బీసీ ద్వారా	900 క్యూసెక్కులు
వరద కాల్వ ద్వారా	నిల్
ఇన్‌ఫ్లో	49.622
అవుట్‌ఫ్లో	900 క్యూసెక్కులు
ఎన్ని గేట్ల ద్వారా	నిల్

పులిచింతల ప్రాజెక్టు

పూర్తిస్థాయి నీటి నిల్వ	45.77 టీఎంసీలు
ప్రస్తుత నీటి నిల్వ	24.96 టీఎంసీలు
పులిచింతలకు నీటి రాక	నిల్
అవుట్‌ఫ్లో	300 క్యూసెక్కులు
ఎన్ని గేట్ల ద్వారా	నిల్

మూసీ నీటిమట్టం

పూర్తిస్థాయి నీటి మట్టం	645 అడుగులు
టీఎంసీలు	4.46
ప్రస్తుత నీటి మట్టం	640.30 అడుగులు
టీఎంసీలు	3.55
ఎన్ని గేట్ల ద్వారా	నిల్
ఇన్‌ఫ్లో	6.82 క్యూసెక్కులు
అవుట్‌ఫ్లో	90.77క్యూసెక్కులు

నియోజకవర్గాన్ని పునరుద్ధరించాలి

అఖిలపక్ష నాయకుల డిమాండ్

రామన్నపేట, జూలై 1 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా రామన్నపేట నియోజకవర్గాన్ని యథావిధిగా ఏర్పాటు చేయాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో నియోజకవర్గ సాధన సమితి ఆధ్వర్యంలో మంగళవారం అఖిల పక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పార్టీల నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గంలో గతంలో ఉన్న వలిగొండ, మోత్కూరు, ఆత్మకూరు(ఎం), గుండాల, రామన్నపేట మండలాలను నకిరేకల్, తుంగతుర్తి, ఆలేరు, భువనగిరి నియోజకవర్గాల్లో కలిపారన్నారు. వీటి పరిధిలోని గ్రామాల ప్రజలు వివిధ పనుల నిమిత్తం నియోజకవర్గ కేంద్రానికి వెళ్లడానికి 30 నుంచి 40కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తుందన్నారు. దీంతో ప్రజలు వ్యయ ప్రయాసలకు లోనవుతున్నారన్నారు. నియోజకవర్గ కేంద్రానికి కావాల్సిన అన్ని వసతులు రామన్నపేటలో ఉన్నాయని తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని రామన్నపేట నియోజకవర్గాన్ని పునరుద్ధరించాలన్నారు. రెబ్బసు రాములు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎస్కే చాంద్, కన్నెకంటి వెంకటేశ్వచారి, వనం చంద్రశేఖర్, జమీరుద్దీన్, గొలుసుల ప్రసాద్, బొడ్డుపల్లి లింగయ్య, ఎండీ ఫజల్, పోషబోయిన మల్లేశం, ఎర్ర రమేష్ గౌడ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

100 అడుగుల విస్తరణ వద్దు.. సగం చాలు

ఎమ్మెల్యేతో బహార్‌పేట బస్తీ వాసులు



బస్తీవాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరి టౌన్, జూలై 1 (ఆంధ్రజ్యోతి): భువనగిరి పట్టణం బహార్‌పేట ప్రధాన రహదారి రోడ్డు విస్తరణ 100 ఫీట్లు వద్దు.. 50 ఫీట్లు చాలని బస్తీ వాసులు ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి నివేంచారు. మంగళవారం రాత్రి భువనగిరిలోని తన క్యాంప్ కార్యాలయంలో బహర్పేట వాసులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలువురు బస్తీవాసులు మాట్లాడుతూ 100 ఫీట్ల విస్తరణ చేపడితే పేద ప్రజలకు పెద్ద సంఖ్యలో ఆస్తి నష్టం జరిగి, సొంతిళ్ల కోల్పోవలసి వస్తోందని వివరించారు. ఈ మేరకు ఎమ్మెల్యే స్పందిస్తూ రోడ్డు విస్తరణతో అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రజల వినతులను పరిగణలోకి తీసుకుంటామని హామీ ఇచ్చారు. తీవ్రంగా నష్టపోయే బాధితులకు డబుల్ బెడ్‌రూం ఇల్లు లేదా ఖాళీ స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇళ్ల పథకంలో సొంతిల్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. విస్తరణపై ఒకటి రెండు రోజులలో తుది నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. సమావేశంలో నాయకులు పోత్నక్ ప్రమోద్‌కుమార్, బర్రె జహంగీర్, బెండ లాల్‌రాజ్, భువనగిరి వెంకటరమణ, బస్తీ వాసులు, సాల్వేరు వేణు, బెండ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

లారా డ్రగ్స్ పరిశ్రమపై చర్యలు తీసుకోవాలి



ఆందోళన నిర్వహిస్తున్న స్థానికులు

చౌటుప్పల్ రూరల్, జూలై 1(ఆంధ్రజ్యోతి): చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెం శివారులోని లారా డ్రగ్స్ పరిశ్రమ వెదజల్లుతున్న కాలుష్యాన్నిఅరికట్టాలని డిమాండ్ చేస్తూ ఆ గ్రామ రైతులు మంగళవారం పరిశ్రమ ఎదుట ఆందోళన నిర్వహించారు. టెంటు వేసి రైతులు వంటావార్పు చేశారు. ఈసందర్భంగా రైతులు మాట్లాడుతూ పరిశ్రమ వెదజల్లుతున్న వ్యర్థ రసాయనాలతో భూగర్భజలాలు కలుషితమై పంటలు ఎండిపోతున్నాయని పశువులు కూడా నీరు తాగడం లేదని ఆరోపించారు. పరిశ్రమపై చర్యలు తీసుకునే వరకు ఆందోళనలు విరమించబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

నీటి నమూనాలు సేకరణ..

లారా డ్రగ్స్ పరిశ్రమను పీసీబీ ఈఈ వెంకన్న మంగళవారం సందర్శించారు. పరిశ్రమ సమీపంలో ఉన్న వ్యవసాయ బావుల నుంచి నీటి నమూనాలను సేకరించారు. సేకరించిన నీటి నమూనాలను హైదరాబాద్ ల్యాబ్‌కు పంపించనున్నట్లు పేర్కొన్నారు. ల్యాబ్ నివేదిక ఆధారంగా పరిశ్రమపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

తైక్వాండో పోటీల్లో సత్యరాజుకు తృతీయ బహుమతి



నిర్వాహకుల నుంచి రజత పతకాన్ని స్వీకరిస్తున్న ఆదిమల్ల సత్యరాజు

నార్కట్‌పల్లి, జూలై 1 (ఆంధ్రజ్యోతి): జాతీయ తైక్వాండో పోటీల్లో నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలోని ఏపీలింగోటం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థి ఆదిమల్ల సత్యరాజు ప్రతిభ కనబర్చారు. ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని డెహ్రాడూన్‌లో జూన్ 27 నుంచి 29 వరకు మూడు రోజుల పాటు నిర్వహించిన 42వ జాతీయ తైక్వాండో పోటీల్లో తైక్వాండో రాష్ట్ర అసోసియేషన్ సిఫారసుతో ఆదిమల్ల సత్యరాజు పాల్గొన్నాడు. ఈ పోటీల్లో పలువురు విద్యార్థులతో పోటీపడి ప్రతిభను కబర్చడం ద్వారా రజత పతకాన్ని గెలుపొందాడు. రజత పతకాన్ని సాధించిన ఆదిమల్ల సత్యరాజును పాఠశాల ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు అభినందించారు.

పల్లెలకు ఎన్నికళ

(3వపేజీ తరువాయి)

నెలకొంది. ప్రభు త్వం ఏ క్షణమైనా రిజర్వేషన్ల ఖరారుపై ప్రకట న విడుదల చేసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఆశావహులు పల్లెల్లో ప్రజల ఆదరణ చూరగొనేందుకు తిప్పలు పడుతున్నారు.

ఆదేశాలే ఆలస్యం

రాష్ట్ర ఎన్నికల సంఘం నుంచి ఎప్పుడు ఆదేశాలు వచ్చినా ఎన్నికలు నిర్వహించేందుకు జిల్లాయంత్రాంగం సిద్ధంగా ఉంది. మరోవైపు హైకోర్టు తీర్పు నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై రాష్ట్ర ఎన్నికల సంఘం(ఎస్ఈసీ) వేగం పెంచింది. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అధికారులు ఓటరు జాబితా సవరణ సైతం పూర్తిచేశారు. గ్రామపంచాయతీల వారీగా ఓటరు జాబితాను జిల్లా యంత్రాంగం విడుదల చేసింది. జిల్లాలోని మొత్తం 428 గ్రామ పంచాయతీల్లో 5,20,297మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 2,59,167మంది, మహిళలు 2,61,127మంది, ఇతరులు ముగ్గురు ఉన్నారు. పంచాయతీలు, వార్డులు, మండల, జిల్లా పరిషత్ స్థానాల వారీగా ఓటర్ల వివరాలను అధికారులు ఆన్‌లైన్ చేస్తున్నారు. స్థానిక సంస్థల వారీగా మ్యాప్‌లను కూడా సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే జిల్లాలో బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేయగా, బ్యాలెట్‌పేపర్ల ముద్రణ పూర్తయింది. తాజాగా, మరోసారి తుది ఓటరు జాబితా సిద్ధం చేయాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. జిల్లాలో మొత్తం 17 జడ్పీటీసీ స్థానాలు, 117 ఎంపీటీసీలు, 428 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. గత ఏడాది జనవరి 30తో సర్పంచ్ పదవీకాలం ముగిసింది. ప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరిలో ఎన్నికలు నిర్వహించాలని సన్నాహాలు చేసినా సాధ్యం కాలేదు. గతంలోనే ఎన్నికలు ఉంటాయని అధికారులు సామగ్రిని సిద్ధం చేయగా, వాటిని జిల్లా కేంద్రంలోని స్ట్రాంగ్‌రూంలో భద్రపరిచారు. రిటర్నింగ్ అధికారులకు శిక్షణ సైతం వచ్చారు. ఏపీవోలను ఎంపిక చేయగా,వారికి శిక్షణ ఇవ్వాల్సి ఉంది. చివరి దశలో ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు రాకపోవడంతో ఆ ప్రక్రియ నిలిచింది. తాజాగా హైకోర్టు ఆదేశాలతో స్థానిక సంస్థల ఎన్నికలపై మళ్లీ కదలిక రాగా, గ్రామీణ ప్రాంతాల్లో సందడి నెలకొంది.

ఆధ్యాత్మిక భావన అలవర్చుకోవాలి

- జ్ఞాన చైతన్యానంద స్వామిజీ

భూదాన్‌పోచంపల్లి, జూలై 1 (ఆంధ్రజ్యోతి) : ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావనను అలవర్చుకోవాలని జగద్గురు గీతాశ్రమ వ్యవస్థాపకుడు, వేదాంత రత్న జ్ఞాన చైతన్యానంద స్వామిజీ అన్నారు. భూదాన్‌పోచంపల్లి పట్టణంలోని మార్కండేశ్వరస్వామి దేవాలయంలో ఆధ్యాత్మిక జ్ఞాన సత్సంగ మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక జ్ఞాన యజ్ఞ సప్తాహంలో భాగంగా మంగళవారం నిర్వహించిన కార్యక్రమానికి హాజరైన భక్తులకు ఆయన ప్రవచనాలు చేశారు. ఈ సందర్భంగా గీతాశ్రమ వ్యవస్థాపకులు జ్ఞాన చైతన్యానంద స్వామిజీ వశిష్ట రామాయణం - మానవ జీవితంపై కైవల్యోపనిషత్, శ్రీమద్భగవద్గీత దైవాసుర సంపద్విభాగ యోగంపై భక్తులకు ప్రవచనాలు చేశారు. నిత్యం అనేక ఒత్తిళ్లకు లోనవుతున్న ప్రజలకు ఆధ్యాత్మికతతోనే ప్రశాతత లభిస్తుందన్నారు. దేశ సంస్కృతి సంప్రదాయాలను అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో దేవాలయం అధ్యక్షుడు డాక్టర్ సీత సత్యనారాయణ, ధర్మకర్తల మండలి భారత ఆంజనేయులు, ఇంజమూరి యాదగిరి, అంకం యాదగిరి, వనం కృష్ణ, గుర్రం కృష్ణ, మెరుగు యతినందం, ఆధ్యాత్మిక జ్ఞాన సత్సంగం వ్యవస్థాపక అధ్యక్షులు రుద్ర పాండురంగశాస్త్రి, అధ్యక్షులు బల్ల దుర్వాసులు, ఉపాధ్యక్షులు సకినాల నాగయ్య, ప్రధాన కార్యదర్శి గుర్రం కృష్ణ, సహాయ కార్యదర్శి తడక ఆంజనేయులు పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లి: ప్రవచనం చేస్తున్న చైతన్యానందస్వామి

భగవంతుడిని ఆరాధిస్తే సకల శుభాలు

భువనగిరి రూరల్: భక్తితో భగవంతుడిని ఆరాదిస్తే సకల శుభాలు కలుగుతాయని సిద్ధగురు రమణానంద మహర్షి ఉద్బోదించారు. మండలంలోని నాగిరెడ్డిపల్లి శివారులోని శివశక్తి శిర్డీసాయి ఆశ్రమం రమణేశ్వరంలో ప్రతిష్ఠించిన శ్రీ చక్రాలు, శివలింగాలు, దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా హోమ అభిషేక పూజలు భక్తుల సమక్షంలో నిర్వహించారు. రమణేశ్వరంలో సిద్ధగురు రమణానంద మహర్షి కుమార్తెలు అయిన భవాని, శివాని మాతలకు తత్వదర్శిని బిరుదు ప్రదాన కార్యక్రమం అశేష భక్తజన సమక్షంలో ఘనంగా జరిగాయి.

అమాత్యులు పరిష్కరిస్తారని..

(5వపేజీ తరువాయి)

ఇళ్ల పరిస్థితిపై మూడు జిల్లాల కలెక్టర్లు ఈ సమావేశంలో వివరిస్తారని తెలుస్తోంది.

ఎత్తిపోతల పథకాలపై చర్చించే అవకాశం

ఉమ్మడి జిల్లాలో నిర్వహణలో ఉన్న ఐడీసీ ఎత్తిపోతల పథకాలన్నింటినీ ఈ సీజన్ ఆరంభం నాటికే అందుబాటులోకి తేవాలని నీటిపారుదలశాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డి పలుమార్లు సమీక్షా సమావేశాల్లో అధికారులకు ఆదేశాలు జారీచేశారు. అదేవిధంగా నిర్మాణంలో ఉన్న ఎత్తిపోతల పథకాలను సైతం వేగవంతంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అయితే వీటి పనుల పురోగతి ఆశించిన రీతిలో లేదని, క్షేత్రస్థాయి పరిస్థితులపై మంత్రి, ఎమ్మెల్యేలు సమావేశంలో చర్చించి స్పష్టమైన మార్గదర్శనం చేస్తారని రైతులు ఆశిస్తున్నారు. వీటితో పాటు కీలకమైన ఎస్ఎల్‌బీసీ సొరంగమార్గం పనులు ఎప్పటి నుంచి తిరిగి చేపడతారనే అంశంపై మంత్రులు స్పష్టత ఇవ్వాలని కోరుతున్నారు.

ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

ఉమ్మడి జిల్లా సమీక్షా సమావేశానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. మంగళవారం ఉదియా దిత్యభవన్‌లో సమీక్షా వేదికను, ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. సమీక్ష అనంతరం మంత్రులు ప్రారంభించే ఆర్ అండ్‌బీశాఖ ఎస్ఈ కార్యాలయ భవనాన్ని పరిశీలించారు. సమీక్ష సమావేశంలో చర్చించే అంశాలకు సంబంధించిన నోట్స్, పవర్‌పాయింట్ ప్రజంటేషన్‌కు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఆమె వెంట అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, ఆర్డీవో అశోక్ రెడ్డి, ఆర్‌అండ్‌బీ ఎస్ఈ వెంకటేశ్వరరావు, ఈఈ శ్రీధర్ రెడ్డి, ఏవో మోతీలాల్, తదితరులు ఉన్నారు.

నేడు సైదాపురం గ్రామానికి మంత్రి రాక

యాదగిరిగుట్ట రూరల్: యాదగిరిగుట్ట మండలంలోని సైదాపురం గ్రామానికి నేడు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ, ఉమ్మడి జిల్లాల ఇన్‌చార్జీ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ రానున్నట్లు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య తెలిపారు. మంగళవారం గుట్టలో ఆయన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సైదాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కావిస్తారని తెలిపారు. కార్యాక్రమానికి నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని చెప్పారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య



విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న డీఈవో సత్యనారాయణ

సంస్థాన్ నారాయణపురం జూలై 01 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని డీఈవో సత్యనారాయణ అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండలంలోని నారాయణపురం, గుజ్జ, మల్లారెడ్డిగూడెం, షేరిగూడెం, కంకణాలగూడెం ప్రాథమిక పాఠశాలలను మంగళవారం డీఈవో సందర్శించారు. ఈ సందర్భంగా విద్యాభ్యాసానికి సంబంధించి ఆయన విద్యార్థులతో చర్చించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. నారాయణపురం లోని బాలుర ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పాఠాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





నెమళ్ల నృత్యం.. పరవశం

వర్షాలకు వాతావరణం చల్లగా మారడంతో నెమళ్లు నృత్యం చేస్తూ పరవశం కలిగిస్తున్నాయి. సాగు కోసం రైతులు దున్నిన పొలాల్లో ఆహారం కోసం నెమళ్లు బయటికి వస్తున్నాయి. నల్లగొండ పట్టణంలో ఆహ్లాదకరంగా ఉన్న కాపురాల గుట్ట ప్రాంతంలో నెమళ్ల సందడి చేస్తూ 'ఆంధ్రజ్యోతి' కెమెరాకు చిక్కాయి.

- స్టాఫ్ ఫొటోగ్రాఫర్, ఆంధ్రజ్యోతి, నల్లగొండ

CLASSIFIEDS

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది

★ కాశీమల్ల డేవిడ్, తండ్రి దేవదాసు, ఇ.నెం. 8-1-378, క్రాంతి నగర్ కాలనీ, నల్లగొండ. నా యొక్క డాక్యుమెంట్ నెం. 565/1986 of 2763/1973 నెంబర్ గల ఒరిజినల్ డాక్యుమెంట్స్ క్రాంతినగర్ నుండి రామగిరికి బైక్‌పై వెళ్తుండగా మార్గమధ్యలో పోయినది. దొరికినవారు సంప్రదించగలరు: 9848095246

AJY_

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

4 Lines CLASSIFIED
NLG+SRPT+YGT (3Dist)
210/- Only
Extra Line 45/- Only
For Ads Contact :
NALGONDA DIST
9985413656
9985413365
SURYAPET DIST
9703618713,
9985401015
YADADRI BHONGIRI DIST
9985410384

పాలఉత్పత్తి దారుల సహకార సంఘం అధ్యక్షుడిగా వెంకులు

మునుగోడు రూరల్, జూలై 1(ఆంధ్రజ్యోతి): పలివెల పాల ఉత్పత్తి సహాయక సహకార సంఘం పాలకవర్గ ఎన్నికలు మంగళవారం జరిగాయి. అధ్యక్షుడిగా గొసుకొండ వెంకులు, డైరెక్టర్లుగా పంతంగి నరసింహ, రాములు, మల్లయ్య, మోహన్ రెడ్డి, యాదయ్య, స్వామి ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారి షణ్ముఖ చారి వ్యవహరించారు. సొసైటీ అధ్యక్షుడు వెంకులు మాట్లాడుతున్న సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

వార్డుల్లో సీసీ రోడ్లు నిర్మించాలి

నల్లగొండ రూరల్, జూలై1(ఆంధ్రజ్యోతి): నల్లగొండ పట్టణంలోని 18, 19వ వార్డుల్లో సీసీ రోడ్లు నిర్మించాలని సీపీఎం పట్టణ కమిటీ సభ్యుడు కోట్ల అశోక్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్షకాలంలో వీధులు గుంతల మయంగా మారి, నీరు నిలిచి ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోడం లేదన్నారు.

సమస్యకు పరిష్కారం.. రైతుల హర్షం

» పెద్దసూరారంలో పూర్తయిన పొలాలకు వెళ్లే రోడ్డు



పూర్తి అయిన రోడ్డు, హర్షం వ్యక్తం చేస్తున్న రైతుల

నల్లగొండ రూరల్, జూలై 1 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ మండలంలోని పెద్దసూరారం గ్రామంలో రైతులు వ్యవసాయ పంట పొలాలకు వెళ్లే రోడ్డుకు మోక్షం లభించింది. గ్రామంలోని తుమ్మలచెరువు నుంచి గుమ్మల బండ, పజ్జూరు లింకు రోడ్డు వరకు వెళ్లేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యే వారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లు, గుంతలతో ఈ ప్రాంతం నుంచి పంట పొలాలకు వెళ్లేందుకు రైతులు అనేక అవస్థలు పడేవారు. గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు ఈ విషయాన్ని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. రైతులకు ఇచ్చిన హామీ మేరకు మంత్రి కోమటిరెడ్డి ఎస్‌డీఎఫ్ నిధుల నుంచి రూ.10లక్షలు మంజూరు చేయించారు. నిధులు మంజూరైన వెంటనే అధికారులు మూడు కిలోమీటర్లు తుమ్మలచెరువు నుంచి పజ్జూరు లింక్ రోడ్డు వరకు మట్టి రోడ్డు వేయించారు. దీంతో ద్విచక్ర వాహనాలతో పాటు ట్రాక్టర్లు, ఆటోలు, ఎడ్ల బండ్లు, అరకలు వెళ్లడానికి అవకాశం ఏర్పడింది. గ్రామం నుంచి పంట పొలాలకు వెళ్లే రోడ్డు వేయడంపై ఈ ప్రాంత రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, మునిసిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నో ఏళ్లగా ఇక్కడ రోడ్డు వేయాలని గత ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ పెండెం రత్నమాల పాండు, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పిల్లి యాదగిరియాదవ్, పలువురు రైతులు పూర్తయిన రోడ్డును పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతుల సమస్యను మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన వెంటనే అధికారులతో మాట్లాడి నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. ఇటీవలే ఈ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి త్వరితగతిన రోడ్డు పనులు పూర్తి చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు తంతనపల్లి రామలింగం, నాయకులు గుండె వెంకన్న కోట్ల జలంధర్‌రెడ్డి, ఎర్రమద నర్సిరెడ్డి, వెంకన్న, సీహెచ్ రవి, నిమ్మ కోటి రాజు, పిల్లి మల్లేశం, లింగయ్య, ముసుకు బిక్షం, ముస్కు సైదులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా ఓపెన్ జిమ్‌లు

నివాసాలకు దూరంగా ఏర్పాటు



నిరుపయోగంగా ఉన్న జిమ్

చిట్యాల, జూలై 1(ఆంధ్రజ్యోతి): చిట్యాల పట్టణంలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌లు నిరుపయోగంగా మారాయి. లక్షలు ఖర్చు పెట్టి ఏర్పాటు చేసిన మూడు ఓపెన్ జిమ్‌లు పట్టణ వాసులకు సరిగా ఉపయోగపడటం లేదు. చిట్యాల పట్టణంలోని 7వ వార్డులో ఒకటి, సాయిబృందావన్ కాలనీలో ఒకటి, చిట్యాల శివారులో జాతీయ రహదారి పక్కన ఉన్న వెంచర్‌లో ఒక ఓపెన్ జిమ్ ఏర్పా టు చేశారు. 7వ వార్డులో ఏర్పాటు చేసిన జిమ్ మునిసిపాలిటీ నిధులు రూ.7లక్షలు, చిట్యాల శివారులో, సాయిబృందావన్ కాలనీలో ఏర్పాటు చేసిన జిమ్‌లు ఎంపీ నిధులు ఒక్కొక్కటి రూ.4 లక్షలతో ఏర్పాటు చేశారు. ప్రజలకు దూరంగా అందుబాటులో లేకపోవడంతో వీటిని వినియోగించడం లేదు. వెంచర్‌లో ఏర్పాటు చేసిన జిమ్ ఊరికి దూరంగా ఉండటం, 7వ వార్డులో ఉన్న జిమ్ మరీ ఓపెన్‌గా ఉండడంతో ఎవరూ ఉపయోగించడం లేదు. ఇందులోని ఒకటి, రెండు జిమ్‌లలో రాత్రి వేళల్లో అసాంఘిక కార్యక్రమాలకు ఉపయోగిస్తున్నారు. వాకింగ్ చేసే మార్గంలో ఏర్పాటు చేస్తే జిమ్‌లు సద్వినియోగం అవుతాయని పట్టణవాసులు పేర్కొంటున్నారు. ఉరుమడ్ల రోడ్డులో ఒకటి, శివనేనిగూడెంరోడ్డులో ఒకటి ఏర్పాటు చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

శివనేనిగూడెం రోడ్డులో ఏర్పాటు చేయాలి



పట్టణంలోని శివనేనిగూడెం రోడ్డులో ఓపెన్ జిమ్‌ను ఏర్పాటు చేయాలి. శివనేనిగూడెం రోడ్డులో నిత్యం ఎంతోమంది వాకింగ్ చేస్తారు. ఈ రోడ్డులో ఏర్పాటు చేస్తే అందరికీ ఉపయోగకరంగా ఉంటుంది.

\- కంభంపాటి నర్సింహ, అయ్యప్ప వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు

పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

నల్లగొండ రూరల్, జూలై 1(ఆంధ్రజ్యోతి): బెస్ట్ అవైలబుల్ స్కీమ్ ద్వారా ప్రైవేట్ విద్యాసంస్థల్లో చేర్పించిన విద్యార్థులకు సంబంధించిన ఫీజు, బుక్స్ సౌకర్యాల బిల్లులను ప్రభుత్వం వెంటనే విద్యాసంస్థలకు ఇవ్వాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎండీ. సలీం, పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. జిల్లాకేంద్రంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రతి సంవత్సరం ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించి లాటరీ ద్వారా ఎంపిక చేసి ప్రైవేట్ విద్యాసంస్థలకు బెస్ట్ అవైలబుల్ స్కీం ద్వారా పంపుతున్న విద్యార్థులకు ప్రభుత్వం నుంచి నాలుగు సంవత్సరాలుగా విద్యాసంస్థలకు బిల్లులు ఇవ్వడం లేదన్నారు.

దీంతో ఆ పాఠశాలలు విద్యార్థులను రానివ్వకుండా, బుక్స్ ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నా యని ఆరోపించారు. ఈ సమావేశంలో సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, దండెంపల్లి సరోజ గాదె నరసింహ అవుట రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

శాలిగౌరారం, జూలై 1(ఆంధ్రజ్యోతి): గర్భిణులు పౌష్టికాహారం తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని మండల వైద్యాధికారి శ్వేత అన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు పౌష్టికాహారం అందజేశారు. గర్భిణులు డాక్టర్ల సలహాలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ బుడిగె శ్రీనివాసులు, డీసీ డెంకల సత్యనారాయణ, క్లబ్ అధ్యక్షులు గుజలాల్ శేఖర్‌బాబు, దామెర్ల శ్రీనివాస్, గుండు పరమేష్ పాల్గొన్నారు.

కెమికల్ పరిశ్రమ ప్రమాదంపై విచారణ జరపాలి

నల్లగొండ రూరల్, జూలై 1(ఆంధ్రజ్యోతి): సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామికవాడలోని సిగాచి రసాయన పరిశ్రమలో జరిగిన ప్రమాదంపై సమగ్ర విచారణ జరపాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. తక్కువ వేతనాలతో నైపుణ్యంలేని వలస కార్మికులతో పనిచేయించడం, ఫ్యాక్టరీల్లో కనీస భద్రత ప్రమాణాలు పాటించకపోవడంతోనే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఫ్యాక్టరీల్లో నిరంతరం భద్రత ప్రమాణాలపై తనిఖీ చేయాల్సిన ఫ్యాక్టరీ ఇన్‌స్పెక్టర్, కార్మిక శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారని ఆరోపించారు. నూతన లేబర్ కోడ్లు అమల్లోకి వస్తే కార్మికుల వేతనాలకు హక్కులకు ప్రాణాలకు ఇక ఎలాంటి గ్యారెంటీ ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి, మంత్రులు ప్రమాద స్థలాన్ని సందర్శించి తూతూమంత్రంగా వ్యవహరించకుండా భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఘటనకు బాధ్యులైన యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

వర్షం కురవాలని సింధూరాభిషేకం



సింధూర పూజలో పాల్గొన్న భక్తులు

నార్కట్‌పల్లి, జూలై1 (ఆంధ్రజ్యోతి): వర్షాలు కురవాలని మండలంలోని నెమ్మాని ఆంజనేయస్వామి ఆలయంలో గ్రామస్థులు మంగళవారం పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అర్చకుడు గుండేపూడి జానకి రామశర్మ సహార్చకులచే ఆంజనేయ స్వామికి సింధూరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, గంట్ల మధుసూదన్‌రెడ్డి, బాణాల వెంకట్‌రెడ్డి, అలుగుబెల్లి రఘుపతిరెడ్డి, పెసరు లక్ష్మారెడ్డి, వంగాల ఇంద్రారెడ్డి, కర్నాటి వెంకన్న, బడుగు భద్రయ్య పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్స్ డే



నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రిలో మొక్క నాటుతున్న డాక్టర్లు

నకిరేకల్, జూలై 1(ఆంధ్రజ్యోతి): నకిరేకల్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్‌డేను నిర్వహించారు. ఈ సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ప్రభుత్వ వైద్యులతోపాటు, ప్రైవేట్ డాక్టర్లను లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు రేపాల సతీష్ అధ్యక్షతన సన్మానించారు. ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ వై. మోహన్‌రెడ్డి, నకిరేకల్ మున్సిపాలిటీ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్, క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందాళ పాపిరెడ్డి. ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ రాపోలు రఘునందన్, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శోభారాణి, క్లబ్ జిల్లా చైర్మన్ ఎర్ర శంభులింగారెడ్డి పాల్గొన్నారు.

శాలిగౌరారం: లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంలోని డాక్టర్స్ డే నిర్వహించారు. మండల వైద్యాధికారి శ్వేత, ఆయుర్వేదిక్ డాక్టర్ వాసవి, ఆర్ఎంపీ డాక్టర్లు దునక వెంకన్న, మాదు వెంకన్నలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ బి. శ్రీనివాసులు, డీసీ మెంబర్ డెంకల సత్యనారాయణ, క్లబ్ అధ్యక్షులు గుజలాల్ శేఖర్ బాబు, దామెర్ల శ్రీనివాస్, గుండు పరమేష్, వడ్లకొండ బిక్షం, గుండ్ల రామ్మూర్తి, బట్ట సైదులు ఉన్నారు.

మునుగోడు: మునుగోడు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్‌డేను ఘనంగా నిర్వహించారు. పలువురు వైద్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ ఎన్. నర్మద, పశువైద్యాధికారి డాక్టర్ వెంకన్నప్రజాపతి, మిర్యాల పాండరి, అంజయ్య. సరళ, సుధాకర్, సంజీవకృష్ణ, లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పాలకూరి నర్సింహాగౌడ్, మిర్యాల వెంకన్న, మిర్యాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

D.R.M. ELEMENTARY TEACHER EDUCATION (D.Ed.,)
Charlapally, Nalgonda - 508001 (T.G), Cell: 8331023906.
Recognized by NCTE & Affiliated by C & DSE, T.G.
(Mail ID:dvm.nig@gmail.com, www.drmded.in)

D.Ed., Management Quota Admissions - 2025

D.Ed., Management Quota admissions (Cat-B) are available for the academic year 2025-26. Minimum qualification: 50% marks in Intermediate. Must have written test DEECET -2025 entrance test and qualified. SC, ST students are exempted from qualifying. Eligible students can apply by attaching the certificates related to their eligibility to the above mentioned mail ID. Selection will be based on eligibility and merit. **Last Date: 07-07-2025.**

Sd/- **Principal** Sd/- **Secretary**

దేశం, ధర్మం పట్ల అవగాహన కలిగి ఉండాలి



సమావేశంలో మాట్లాడుతున్న మాతృ శక్తి సమోజక్ పద్మశ్రీ

రామగిరి, జులై 1(ఆంధ్రజ్యోతి): దేశం, ధర్మం పట్ల అవగాహన కలిగి ఉండాలని విశ్వహిందూ పరిషత్ తెలంగాణ ప్రాంత మాతృశక్తి సంయోజక్ పద్మశ్రీ అన్నారు. ఏబీవీపీ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో మాట్లాడారు. బాలికలు మానసికంగా ధైర్యంగా ఉండి సాంప్రదాయాలను ఆచరించాలని సూచించారు. ప్రస్తుత ఆధునిక సమాజం వల్ల కొంతమంది యువత సంస్కృతీ సంప్రదాయాలను పట్టించుకోవడంలేదన్నారు. సమావేశంలో ప్రాంత సంయోజక శ్రీవాణి జిల్లా విభాగ సంయోజక సత్యవతి, సహాయ కార్యదర్శి సంపత్ వర్మ, సంఘటన మంత్రి వంశీ, నగరికల్ ప్రఖండ అధ్యక్షురాలు మన్మథ రెడ్డి, నల్లగొండ నగర అధ్యక్షుడు రాయల కృష్ణ, చండూరు ప్రఖండ్ కార్యదర్శి సంతోష్, జిల్లా సహ సంయోజక్ గంజి కల్పన, దాసరి సులోచన, ఉయ్యాల సంధ్యారాణి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల సర్వేను విజయవంతం చేయాలి



సభ్యత్వాలు అందజేస్తున్న ఐద్వా నాయకులు

మర్రిగూడ, జూలై 1 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని, మందుల కొరత, డాక్టర్ల కొరత తీర్చాలని పీహెచ్‌సీ స్థాయిలో ఉన్న సమస్యలను వెలికి తీయడానికి ఐద్వా ఆధ్వర్యంలో ఈ నెల 5వ తేదీన జిల్లావ్యాప్తంగా సమగ్ర సర్వే నిర్వహించనున్నట్లు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి తెలిపారు. మండలకేంద్రంలోని రాజుపేటతండాలో మంగళవారం సంఘం సభ్యత్వాలు నమోదు చేయించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో సరైన వసతులు కల్పించాలని ప్రజలకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని కోరారు. డాక్టర్లు సిబ్బంది సమయపాలన పాటించి రోగులకు మెరుగైన సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో ఐద్వా మండల ఐద్వా కార్యదర్శి దామెర లక్ష్మి, నాయకురాలు కొడదల కల్పన, కేశబోయిన యాదమ్మ, భుజాలు సోనా, లలిత, వెంకమ్మ, లక్ష్మి, మల్లమ్మ, రాములమ్మ, సైదమ్మ పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి: ఆస్పత్రుల్లో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యంలో సమస్యలపై మంగళవారం పీహెచ్‌సీలో సర్వే నిర్వహించారు. నిత్యం వాడే కొన్ని మందులు అందుబాటులో లేవని గుర్తిం చారు. బీపీ, మధుమేహానికి సంబంధించిన టాబ్లెట్స్ ఇన్సులి న్ లేవన్నారు. పేద ప్రజలకు మెరుగైన వైద్యసేవలందిస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం నిత్యం వాడే మందులు అందుబాటులో ఉంచకపోవడం సరికాదన్నారు. కార్యక్రమంలో ఐద్వా ప్రతినిధులు రుద్రారపు పార్వతమ్మ, రేణుక, వరలక్ష్మీ ఉన్నారు.

రాచకాల్వను శుభ్రం చేయాలి : డీవైఎఫ్ఐ



సంతకాలు సేకరిస్తున్న డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు

చిట్యాలరూరల్, జూలై 1 (ఆంధ్రజ్యోతి): ఎన్నో ఏళ్ల క్రితం నీటి ప్రవాహంతో ఉన్న రాచ కాల్వలో మురుగునీరు చేరడంతో ప్రజల కు ఇబ్బందులు కలుగుతున్నాయని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ ఆందోళన వ్యక్తంచేశారు. మండలంలోని వెలిమినేడులో డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవా రం స్థానికులతో సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందలాది నివాసాలున్న ప్రాంతం నుంచి రాజకాల్వ ఉందని, అందులోకి మురుగునీరు చేరి నిల్వ ఉండడంతో పందులు, కుక్కలు దొర్లుతున్నాయ న్నారు. మురుగుకాల్వ నీటితో పాటు పందుల వల్ల ప్రజలకు అనారోగ్య సమస్యలు తలెత్తేలా ఉన్నాయని గత పాలకులు, ప్రస్తుత పాలకులు, ప్రజాప్రతినిధులు రాచకాల్వను పట్టించుకో లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాచకాల్వకు మరమ్మతులు చేయించాలని, మురుగునీరు రాకుండా చర్యలు తీసుకోవాలని గతంలో ఎన్ని వినతిపత్రాలు ఇచ్చినా ఎలాంటి మార్పు లేకపో వడం బాధాకరమన్నారు. ప్రజల పరిస్థితులను దృష్టిలో ఉం చుకొని రాచకాల్వలో మురుగునీరు చేరకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ డివిజన్ మాజీ ఉపాధ్యక్షుడు దేశబోయిన నర్సింహ, మండల అధ్యక్షుడు పంది నరేష్, ఉపాధ్యక్షుడు కూనూను గణేష్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి అరూరు ప్రణీత్, డీవైఎఫ్ఐ, నాయకులు మంకాల శేఖర్, కూరాకుల బాలు, మేడి మనోజ్, పద్మ, యాదమ్మ, మంజుల, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.







గొడుగు సహాయంతో..



ముసురు

నల్లగొండ జిల్లాకేంద్రంలో మంగళవారం మోస్తరు వర్షం కురిసింది. ఉదయం నుంచే వాతావరణం చల్లబడింది. రాత్రి భారీ వర్షం కురిసింది. కొన్ని ప్రాంతాల్ల విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. రహదారులు, లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.

స్టాఫ్ ఫొటోగ్రాఫర్ నల్లగొండ





మహిళలపై దాడులు అరికట్టాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఉస్తెల సృజన

చండూరు, జూలై 1(ఆంధ్రజ్యోతి): దేశంలో మహిళలపై పెరుగుతున్న దాడులను అరికట్టాలని మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తెల సృజన డిమాండ్ చేశారు. చండూరులో మంగళవారం జరిగిన సమావేశంలో మాట్లాడారు. దేశంలో మహిళలపై జరుగుతునన లైంగిక దాడులను అరికట్టడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. వీటిని అరికట్టేందుకు దేశంలో నూతన చట్టాలు తీసుకురావాలన్నారు. అన్నిరంగాల్లో మహిళలు రాణిస్తున్నారని, మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించి, రాజకీయాల్లో రాణించే విధంగా అవకాశాలు కల్పించాలన్నారు. మహిళల అభివృద్ధికి ప్రభుత్వాలు తోడ్పాటునందించాలని కోరారు. మాజీ జెడ్పీటీసీ మాదగోని విజయలక్ష్మీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నల్లగొండ జిల్లా మహిళా సమాఖ్య కన్వీనర్ గిరిరమా, మహిళా సమాఖ్య నియోజకవర్గ నాయకులు వల్లి, సత్తమ్మ, చంద్రకళ, రజిత, లావణ్య, యశోద, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో అర్హులకు అన్యాయం

మర్రిగూడ, జూలై 1(ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో అర్హులైన నిరుపేదలకు మొండి చేయి చూపించారని బీఆర్ఎస్ నాయకుడు బచ్చు రామకృష్ణ ఆరోపించారు. మండలకేంద్రంలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చాలామంది అర్హులైన నిరుపేదలకు అందడం లేదన్నారు. ఇందిరమ్మ ఇళ్లను నిజమైన లబ్ధిదారులకు మంజూరు చేసి న్యాయం చేయాలని కోరారు. సమావేశంలో శివన్నగూడ పీఏసీఎస్ చైర్మన్ బాలనరసింహ, మనోహర్, రాపోలు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ రద్దుచేయాలి

నల్లగొండ రూరల్, జూలై 1(ఆంధ్రజ్యోతి): పెట్టుబడుదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలిచ్చే నాలుగు లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ. సలీం, తెలంగాణ ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య డిమాండ్‌చేశారు. పట్టణంలోని సుందరయ్య భవనంలో మంగళవారం జరిగిన సమావేశంలో మాట్లాడారు. కార్మికు పోరాటాల ద్వారా సాధించుకున్న 29కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ ముందుకు తెచ్చిందన్నారు. కార్మిక హక్కుల రక్షణ కోసం ఈ నెల 9వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ కన్వీనర్ అవుట రవీందర్, అద్దంకి నరసింహ, వీరయ్య, అంజయ్య, వీరబాబు, బక్కయ్య, నాగరాజు, వెంకన్న, అశోక్ పాల్గొన్నారు.

నకిరేకల్: సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు వంటెపాక వెంకటేశ్వర్లు కోరారు. అంగన్‌వాడీ ప్రాజెక్టు అధికారికి సమ్మె నోటీసు ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలన్నారు. కార్యక్రమంలో సుహాసిని, సూర్యకళ, జయమ్మ, లలిత, లతీఫా పాల్గొన్నారు.

నల్లగొండ రూరల్: దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ పోలే సత్యనారాయణ కోరారు. మండలంలోని దోమలపల్లిలో మంగళవారం జరిగిన సమావేశంలో మాట్లాడారు. కార్పొరేట్లకు దోచిపెట్టి కార్మికులను బానిసలు చేయడానికి కుట్ర జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నారబోయిన యాదగిరి, బుర్ర యాదయ్య, కొత్తపల్లి కృష్ణ, నడిపెల్లి అంజయ్య, ముంత లింగస్వామి, ఖమ్మంపాటి బచ్చయ్య, వర్కాల మల్లయ్య, మేడబోయిన శంకర్, నారబోయిన రవి, శివాజీ, ఎల్లయ్య, గాదె నరసింహ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ నాయకులు సలీం, సత్తయ్య

వారాహిదేవిగా అమ్మవారు




కనగల్, జూలై 1(ఆంధ్రజ్యోతి): మండలంలోని దర్వేశిపురం స్టేజీ వద్ద గల రేణుకా ఎల్లమ్మ ఆలయంలో నవరాత్రోత్సవాల్లో భాగంగా ఆరో రోజు మంగళవారం అమ్మవారు భక్తులకు వారాహి దేవిగా దర్శనమిచ్చారు. అంతకుముందు అర్చకులు అమ్మవారికి విశేష అలంకరణలు చేసి హారతి పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాలను తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయంలో కుంకుమ అభిషేక పూజల్లో పాల్గొన్నారు. చీరసారె ఒడిబియ్యం బోనవైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ఈవో అంబటి నాగిరెడ్డి ఏర్పాట్లు చేశారు.

సమ్మె సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలి

కేతేపల్లి, జూలై 1(ఆంధ్రజ్యోతి): దేశ వ్యాప్త సమ్మెకు సన్నాహకంగా ఈ నెల 3న కట్టంగూరు మండలకేంద్రంలో నిర్వహించనున్న సమావేశాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ కేతేపల్లి మండల కార్యదర్శి ఆదిమళ్ళ సుధీర్ కోరారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కట్టంగూర్‌లోని ఓ ఫంక్షన్ హాలులో సీఐటీయూ నకిరేకల్ డివిజన్ స్థాయి సన్నాహక సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు, హమాలీలు, మధ్యాహ్న భోజన, పంచాయితీ కార్మికులు, రవాణా రంగ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

తండ్రికి తల కొరివి పెట్టిన కూతురు

కనగల్, జూలై 1:(ఆంధ్రజ్యోతి) కనగల్ గ్రామానికి చెందిన ప్రైవేట్ ఉపాధ్యాయుడు టీచర్ రావుల ఉపేందర్(35) అనారోగ్యంతో మంగళవారం తెల్లవారు జామున మృతిచెందాడు. ఉపేందర్‌కు కుమారులు లేకపోవడంతో కుమార్తె బిందు తలకొరివి పెట్టింది. పలువురు నాయకులు ఉపేందర్ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.



చికెన్ ధరలు	
లైవ్	147
డ్రెస్	213
స్కిన్‌లెస్	243
గుడ్డు డజన్	66
ఉష్ణోగ్రత	
గరిష్ఠం	33.0
కనిష్ఠం	21.4



జిల్లాలో మంగళవారం రాత్రి పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి



అమాత్యులు పరిష్కరిస్తారని..

- ఉమ్మడి జిల్లా సమీక్షా సమావేశం నేడు
- మొదటిసారి వస్తున్న నూతన ఇన్‌చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- అభివృద్ధి, సంక్షేమ పథకాలపై సమగ్రంగా చర్చించే అవకాశం
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమశాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా బాధ్యతలు చేపట్టాక బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించే ఉమ్మడి జిల్లా స్థాయి సమీక్షా సమావేశానికి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,మంత్రులు ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డితో పాటు ఇతర ప్రజాప్రతినిధులు, మూడు జిల్లాల కలెక్టర్లు, ఇతర శాఖల అధికారులు హాజరు కానున్నారు. ఈ సమావేశం ద్వారా పలు సమస్యలకు పరిష్కారం లభిస్తుందని జిల్లా ప్రజలు ఆశలు పెంచుకున్నారు.

\- (ఆంధ్రజ్యోతిప్రతినిధి,నల్లగొండ)

ఉమ్మడి జిల్లాలో నెలకొన్న కీలకమైన సమస్యలను మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు సమీక్షా సమావేశంలో చర్చించి వాటి పరిష్కారానికి అధికారులకు ఆదేశాలిస్తారని ప్రజలు ఆశిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు, భూభారతి, రైతుభరోసా, సన్నబియ్యం పంపిణీతో పాటు, ఉమ్మడి జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై సమీక్ష జరగనుంది. ప్రధానంగా ఏఎమ్మార్పీ కాల్వల మరమ్మతులు, బ్రాహ్మణవెల్లంల, డిండి ఎత్తిపోతల పథకాలు, గంధమల్ల రిజర్వాయర్లకు భూసేకరణ అంశాలను చర్చించే అవకాశం ఉంది. వీటితో పాటు పలు ప్రాంతాల్లో గ్రామీణ రోడ్లు నిర్మించాల్సి ఉండగా, నిధుల కోసం ఎమ్మెల్యేలు ప్రస్తావించాలనే సూచనలు వస్తున్నాయి. వానాకాలం సీజన్ ఆరంభమైన నేపథ్యంలో సీజనల్ వ్యాధులపై వైద్య, ఆరోగ్యశాఖను అప్రమత్తం చేసేందుకు అవసరమైన సూచనలివ్వడంతో పాటు, గ్రామ పంచాయతీల్లో బ్లీచింగ్, పారిశుధ్యం నిర్వహణ పనులు సవ్యంగా కొనసాగేలా ఆదేశాలివ్వాలని, అదేవిధంగా తాగునీటి పైప్‌లైన్ల మరమ్మతులు, వాటర్ ట్యాంకులను తక్షణం శుభ్రం చేయించడంపై ప్రత్యేక దృష్టిసారించాలని ప్రజలు కోరుతున్నారు.

డబుల్ బెడ్‌రూమ్‌లు కేటాయింపులకు ఎదురుచూపు..

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గత ప్రభుత్వ హయాంలో అసంపూర్తిగా నిలిచిన డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు అందజేసేందుకు ఈ సమావేశం ద్వారా ఆదేశాలిస్తారని అర్హులు ఆశిస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 4,716 డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం పూర్తిచేయడంతో పాటు, ఆయా కాలనీల్లో మౌలిక వసతులు కల్పించి లబ్ధిదారులకు వాటిని అందజేయాలని కోరుతున్నారు. ఇన్‌చార్జి మంత్రి సమక్షంలోనే లబ్ధిదారులను ఎంపికచేయాల్సి ఉండగా..

- మిగతా 5వ పేజీలో...

రాజకీయంగా కొన్నాళ్లుగా నిశ్శబ్దంగా ఉన్న పల్లెల్లో స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చలు ప్రారంభమయ్యాయి. గ్రామపంచాయతీ ఎన్నికలను సెప్టెంబరులోగా నిర్వహించాలని హైకోర్టు ఆదేశించడంతో, ప్రభుత్వానికి కచ్చితంగా ఎన్నికలు నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో పల్లెల్లో మూడు నెలల ముందుగానే స్థానిక సంస్థల ఎన్నికల వాతావరణం నెలకొంది. ఏ చౌరస్తాల్లో చూసినా ఏ పార్టీ నుంచి ఎవరెవరు బరిలో ఉంటారనే చర్చలు జోరందుకున్నాయి.

\- (ఆంధ్రజ్యోతి, యాదాద్రి)



పల్లెలకు ఎన్నికళ

- స్థానిక సంస్థల ఎన్నికలకు త్వరలో నోటిఫికేషన్
- పట్టణాలు విడిచి గ్రామాల బాటపట్టిన ఆశావహులు
- ఓటర్లకు పలకరింపులు, ఆర్థిక సహాయాలు
- రిజర్వేషన్లపై నేతల్లో ఉత్కంఠ

త్వరలో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనుండటంతో జిల్లాలో జడ్పీటీసీ, ఎంపీటీసీలతోపాటు సర్పంచ్‌గా పోటీ చేయాలనుకుంటున్న ఆశావహులు ప్రజలతో మమేకమవుతున్నారు. ఉదయం నుంచి పల్లెల్లో పర్యటిస్తూ పలకరింపులతో ముందుకు సాగుతున్నారు. గతంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు మొత్తం 50శాతంగా ఉండేవి. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాల్సి ఉండగా, స్థానిక సంస్థల ఎన్నికల్లో సామాజిక న్యాయం పాటిస్తామని ఆ పార్టీ అధిష్ఠానం ఇప్పటికే స్పష్టం చేసింది. అయితే మిగతా పార్టీలు కూడా బీసీలకు టికెట్లు కేటాయించడంపై కసరత్తు చేస్తున్నాయి. మరోవైపు గత ప్రభుత్వం చేసిన పంచాయతీరాజ్ చట్టం-2019 ప్రకారం స్థానిక సంస్థల్లో పదేళ్ల వరకే ఒకే రిజర్వేషన్ కొనసాగించాలి. కాగా, కాంగ్రెస్ ప్రభుత్వం పాత చట్టానికి సవరణలు చేసింది. పాత విధానానికి స్వస్తి పలికి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కొత్తగా రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియను చేపట్టే అవకాశం ఉంది. రిజర్వేషన్లు మారే అవకాశం ఉండటంతో రాజకీయ పార్టీల నేతలు వారికి అనుకూలంగా రిజర్వేషన్ వస్తుందనే ఆశతో ముందుకు సాగుతున్నారు. అధికార పార్టీతో పాటు అన్ని పార్టీల్లోనూ స్థానిక సంస్థల్లో టికెట్ల కేటాయింపు ఎలా ఉంటుందనే ఉత్కంఠత...

- మిగతా 5వ పేజీలో...

పట్టణాలు విడిచి పల్లెబాట

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ఖాయం కావడంతో పోటీ చేయాలనుకున్న నేతలు పట్టణాలు విడిచి పల్లెబాట పట్టారు. జిల్లా హైదరాబాద్ నగరానికి చేరువలో ఉండటంతో వ్యాపారాలు, పిల్లల విద్య కోసం పలు రాజకీయ పార్టీల నేతలు హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో నివసిస్తూ అప్పుడప్పుడూ స్వగ్రామానికి వస్తుంటారు. అయితే ఎన్నికలు సమీపిస్తుండటంతో పట్టణాలు విడిచి గ్రామాల బాటపట్టారు. ఆశావహులు పల్లెల్లోని వారి అనుచరులతో సమావేశాలు నిర్వహిస్తూ, ఎన్నికల్లో ఎలా వ్యవహరించాలనే తీరు తెన్నులపై సమాలోచనలు చేస్తున్నారు. ఉదయం నుంచే పల్లెల్లో పర్యటిస్తూ అక్క,అన్న,చెల్లి, తమ్ముడు అంటూ పలకరించి యోగక్షేమాలు తెలుసుకుంటున్నారు. నాయకులు పల్లె బాటపట్టడంతో గ్రామీణంలో ముందస్తుగానే ఎన్నికల సందడి ఏర్పడింది.

ఇక ఎక్కడి ఉద్యోగులు అక్కడే

- శాఖాపర విచారణ చేసిన అధికారులు
- దొడ్డిదారిన పనిచేస్తున్న ఉద్యోగులపై చర్యలు
- దిద్దుబాటు చర్యలు చేపట్టిన విద్యుత్‌శాఖ

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

నల్లగొండ/నల్లగొండ టౌన్, జూలై 1 (ఆంధ్రజ్యోతి): అక్రమ ఆదాయం కోసం దొడ్డిదారిన ఇష్టమొచ్చిన చోట పనిచేస్తూ ప్రభుత్వ నిబంధనలకు బేఖాతరు చేసిన విద్యుత్‌శాఖ ఉద్యోగులపై శాఖపర చర్యలు మొదలయ్యాయి. గత నెల 30న 'ఆంధ్రజ్యోతి'లో 'కొలువు ఒక చోట, విధులు నచ్చిన చోట' శీర్షికన వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. దీనిపై ఆ శాఖకు చెందిన ఉన్నతాధికారులు ప్రత్యేక సమావేశం నిర్వహించి నివేదికను రూపొందించారు. లైన్‌మెన్‌లు, ఆపరేటర్లు, ఇతర క్షేత్రస్థాయి సిబ్బంది అసలు పోస్టింగ్‌లు ఎక్కడ? వారు ప్రస్తుతం ఎక్కడ పనిచేస్తున్నారు? అనే దానిపై ఆరా తీశారు. మునుగోడు విద్యుత్ శాఖ సబ్ డివిజన్‌లోని గట్టుప్పల్, చండూరు, మునుగోడు మండలాల్లో ఉద్యోగులు వారికి కేటాయించిన చోటకాకుండా అంతర్గత ఒప్పందాలతో కొన్నేళ్లుగా నచ్చినచోట పనిచేస్తున్న విషయాన్ని ఉన్నతాధికారులు గుర్తించారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ బిల్లింగ్ ప్రక్రియ నడుస్తుండటంతో వారు ఈనెల 7వ తేదీ తరువాత పోస్టింగ్ ప్రాంతాలకు వెళ్లాలని ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా మంగళవారం నుంచి సబ్‌స్టేషన్ ఆపరేటర్లు యథావిధిగా వారికి కేటాయించిన ప్రాంతంలో పనిచేయాలని, లేదంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దీంతో వారంతా ఆయా సబ్‌స్టేషన్లకు వెళ్లి విధుల్లో చేరారు.

రెండున్నర నెలల్లో 1,500 కేసుల పరిశీలన

- రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ షమీమ్ అక్తర్

నల్లగొండ టౌన్, జూలై 1(ఆంధ్రజ్యోతి): రెండున్నర నెలల్లో రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ 1,500 కేసులను పరిశీలించి ఉత్తర్వులు జారీ చేసిందని రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ తెలిపారు. జిల్లాకేంద్రంలోని రోడ్లు, భవనాల అతిథి గృహంలో మంగళవారం మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడారు. మానవ హక్కులకు భంగం కలిగినప్పుడు వచ్చిన ఫిర్యాదులను మానవ హక్కుల కమిషన్ పరిశీలించి చర్యలు తీసుకుంటుందన్నారు. రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ 2025 ఏప్రిల్ 17వ తేదీన బాధ్యతలు తీసుకుందని, తనతో పాటు, మరో ఇద్దరు సభ్యులు కమిషన్‌లో ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడైనా మానవ హక్కులు ఉల్లంఘన జరిగినప్పుడు ఆన్‌లైన్ ద్వారా లేదా రాతపూర్వకంగా దరఖాస్తు ఇస్తే వాటిని పరిశీలించి, పూర్తి విచారణ చేసిన తర్వాత చర్యలు తీసుకుంటామని స్పష్టంచేశారు. విచారణ అనంతరం అవసరమైతే ప్రభుత్వానికి సిఫారసు చేస్తామని తెలిపారు. పని చేయించుకున్న వారికి వేతనాలు చెల్లించకపోవడం, వారి హక్కులకు, స్వేచ్ఛకు, సమానత్వానికి ఆటంకం కలిగడం, ఇలాంటివన్నీ మానవ హక్కుల ఉల్లంఘన కిందికి వస్తాయన్నారు. వీటిపై ఫిర్యాదులు వచ్చినప్పుడు వెంటనే స్పందిస్తామని తెలిపారు. కమిషన్ ఛార్జ్ తీసుకున్న సమయంలో 11,500 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, రెండున్నర నెలల కాలంలో 1500 కేసులు పరిశీలించి ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. కొన్ని సుమోటో కేసులు సైతం తీసుకుంటామని, అలాగే బాధితుల తరపున ఇచ్చే దరఖాస్తులను సైతం కమిషన్ స్వీకరిస్తుందని తెలిపారు. ముఖ్యంగా విద్య, వైద్య తదితర సంస్థలను సందర్శించి సరైన విధంగా అమలవుతున్నది లేనిది పరిశీలిస్తామని తెలిపారు. మానవ హక్కులపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు మానవ హక్కుల కమిషన్ చర్యలు తీసుకుంటుందని, ప్రతి ఒక్కరికి మంచి విద్య, వైద్యం, సమానత్వం అందాల్సిన బాధ్యత రాజ్యాంగ ప్రకారం ఉందని తెలిపారు.


విలేకరులతో మాట్లాడుతున్న షమీమ్ అక్తర్

సమాజంలో వైద్య వృత్తి పవిత్రమైనది : కలెక్టర్

నల్లగొండ టౌన్, జూలై 1 (ఆంధ్రజ్యోతి): వైద్య వృత్తి సమాజంలో పవిత్రమైన, కీలకమైనదని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఆపద సమయంలో ప్రజలందరికీ ఆపద్బాంధవుడిలా కనిపించే వైద్యులను ప్రజలు ఎంతగానో గౌరవిస్తారని అన్నారు. మంగళవారం జాతీయ వైద్యుల దినాన్ని పురస్కరించుకొని ఉత్తమ సేవలందించిన వైద్యులను తన క్యాంపు కార్యాలయంలో శాలువాలు, జ్ఞాపికలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అనారోగ్యంతో బాధపడే వారిని ప్రమాదస్థితి నుంచి కాపాడే శక్తి కేవలం వైద్యుడికే ఉందన్నారు. మానవతా దృక్పథంతో చేసే పవిత్రమైన వృత్తిలో వైద్యులుగా ఉండడం అదృష్టమన్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో పుట్ల శ్రీనివాస్, డీసీహెచ్‌ఎస్ డాక్టర్ మాతృనాయక్, డిప్యూటీ డీఎంహెచ్‌వోలు డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, తదితరులు ఉన్నారు.


సన్మానం పొందిన వైద్యులతో కలెక్టర్ ఇలా త్రిపాఠి

వర్షంలో కూర్చోబెట్టడం ఏంటి?

(ఆంధ్రజ్యోతి, తిరుమలగిరి(సాగర్)): విద్యార్థినుల వర్షంలో కూర్చోబెట్టడం ఏంటని కేజీబీవీ ఉపాధ్యాయులపై కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని కేజీబీవీని అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్‌తో కలిసి తనిఖీచేశారు. చినుకులు కురుస్తుండగా, చెట్ల కిందనే విద్యార్థినులను కూర్చోబెట్టడంపై అసహనం వ్యక్తం చేశారు. నూతనంగా నిర్మించిన కేజీబీవీ భవనం ప్రారంభించినా అందులోకి ఎందుకు మారలేదని ఎస్‌వో కవితపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నూతన భవనంలో కొన్ని పనులు ఉండటంతో మారలేదని ఎస్‌వో వివరించారు. అనంతరం విద్యార్థినులతో వైజాగ్ స్పెల్లింగ్ రాయాలని చెప్పగా ఎవ్వరూ సరిగా రాయకపోవడంతో ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అక్కడే ఉన్న ఎంఈవో శ్రీనివాస్, ఎస్‌వో, బోధనా సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం నూతన కేజీబీవీ భవనాన్ని పరిశీలించారు. మిగిలి ఉన్న పనులను సత్వరమే పూర్తి చేసి పాఠశాలను దీనిలోకి మార్చాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మండలానికి నూతనంగా మంజూరైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి ప్రతిపాదించిన రంగుండ్ల రోడ్డులోని ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. ఆమె వెంట అనుముల తహసీల్దార్ రఘు, ఆర్‌ఐ లక్ష్మీకాంత్, ఎంపీవో భిక్షంరాజు, తదితరులు ఉన్నారు.

నెల్లికల్ లిఫ్టు పనులు వేగవంతం చేయాలి

వర్షాకాలం దృష్ట్యా నెల్లికల్ లిఫ్ట్ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సాగర్ జలాశయ తీరంలో నిర్మిస్తున్న ఎత్తిపోతల పథకం పంప్‌హౌస్ పనులను మంగళవారం తనిఖీ చేశారు. వర్షాల వల్ల సాగర్ జలాశయం నిండితే పనులకు అంతరాయం కలిగే అవకాశం ఉన్నందున సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు, లిఫ్ట్ ఏజెన్సీ నిర్వాహకులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎత్తిపోతల పథకంతో మండలంలోని 11గ్రామాల్లో 24,624 ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉందని అధికారులు కలెక్టర్‌కు తెలిపారు. కలెక్టర్ వెంట ఇరిగేషన్ శాఖ డీఈఈ సీతారాం, పెద్దవూర తహసీల్దార్ శ్రీనివాస్, ఏఈ రవి ఉన్నారు.

మునిసిపల్ తాజా మాజీ చైర్మన్ భవనం కూల్చివేత

4

విరివిగా మొక్కలు నాటాలి

- జడ్పీ సీఈవో శ్రీనివాసరావు


చెరుకుపల్లి కేజీబీవీలో సోక్‌పిట్‌ను పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో శ్రీనివాసరావు

కేతేపల్లి, కట్టంగూరు, జూలై 1(ఆంధ్రజ్యోతి): హరితహారంలో భాగంగా గ్రామాల్లో విరివిగా మొక్కలు నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను జడ్పీ సీఈవో బి.శ్రీనివాసరావు ఆదేశించారు. మంగళవారం కేతేపల్లి మండలంలోని చెరుకుపల్లి గ్రామంలో ఉపాధి హామీ, స్వచ్ఛభారత్ నిధులతో చేపట్టిన వివిధ పనుల పురోగతిని సమీక్షించారు. కేజీబీవీలో నిర్మించిన కమ్యూనిటీ సోక్‌పిట్, రూఫ్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్, వన నర్సరీలోని మొక్కలను పరిశీలించారు. అలాగే స్వచ్ఛభారత్ కింద మురుగు కాల్వ చివర్లో నిర్మించాల్సిన కమ్యూనిటీ సోక్‌పిట్‌కు శంకుస్థాపన చేశారు. కట్టంగూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం పక్కన ఇంకుడు గుంత నిర్మాణ పనులను పరిశీలించారు. ఆయా కార్యక్రమాల్లో ఆయన మాట్లాడుతూ, పనులను నాణ్యంగా, త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. హరితహారంలో మొక్కలు పెద్ద సంఖ్యలో నాటడంతో పాటు వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో ఒక్కో ఇంటికి ఆరు మొక్కల చొప్పున పంపిణీ చేసి నాటించాలన్నారు. డ్రైనేజీ నుంచి వచ్చే మురుగునీరు వృథాగా బయటికి వెళ్లకుండా ఇంకుడు గుంతలను నిర్మించాలని, కట్టంగూరు మండలానికి 26 ఇంకుడు గుంతలు మంజూరయ్యాయని అన్నారు. ఆయన వెంట ఎంపీడీవోలు బి.శ్రీనివాసరావు, జ్ఞాన ప్రకాశ్‌రావు, పీఆర్ ఏఈ సంపత్‌కుమార్, ఇన్‌చార్జి ఎంపీవో చలపతి, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనారాయణ, ఈజీఎస్ ఎఫ్‌ఏ జేబున్నిసా, ఎరుకల సత్తయ్య, కానుగు వెంకన్న, జానకిరాములు, శ్రీను, నర్సింగ్ శ్రీను, తదితరులు ఉన్నారు.

గుణాత్మక మార్పునకు కృషిచేయాలి

నాంపల్లి, జూలై 1 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లో గుణాత్మక మార్పునకు ప్రతీ ఉపాధ్యాయుడు కృషి చేయాలని జిల్లా విద్యాధికారి భిక్షపతి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, భవిత కేంద్రాలను ఆయన తనిఖీచేశారు. మధ్యాహ్న భోజన మెనూను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు అర్థమవుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమై సమయపాలన పాటించి విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలని సూచించారు. ప్రతీ ఉపాధ్యాయుడు టీఎల్‌ఎం సహాయంతో పాఠాలను బోధించాలని సూచించారు. వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. ఆయన వెంట ఎంఈవో మల్లికార్జునరావు, ప్రధానోపాధ్యాయుడు అజయ్‌కుమార్ ఉన్నారు.

మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి

- ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

చండూరు, జూలై 1 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్‌ను నిలిపి, మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో బూటకపు ఎన్‌కౌంటర్లు చేస్తోందని, చర్చలకు వస్తామని మావోయిస్టు పార్టీ ప్రకటించినా పట్టించుకోవడం లేదన్నారు. దేశంలో మావోయిస్టు పార్టీని నిర్మూలిస్తామని అమిత్‌షా డెడ్‌లైన్ పెట్టడం ప్రభుత్వ రాక్షసత్వానికి నిదర్శనమన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో అటవీ, ఖనిజాలు, సహజ వనరులను కార్పొరేట్, మల్టీనేషన్ కంపెనీలకు దారాదత్తం చేయడం దీని వెనుక ఉన్న అసలు ఉద్దేశమన్నారు. ఎన్‌కౌంటర్ పేరుతో అమాయకులైన ఆదివాసీ ప్రజలను చంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఆర్థిక అసమానతలు, దారిద్ర్యం ఉన్నంతకాలం ఇలాంటి ఉద్యమాలు మరింత పుట్టుకొస్తాయన్నారు. ప్రశ్నిస్తున్న ఉద్యమకారులపై అర్బన్ నక్సల్స్ అంటూ ముద్ర వేసి అక్రమ కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శత్రుదేశమైన పాకిస్థాన్‌తో చర్చలు జరిపి కాల్పుల విరమణ చేసిన కేంద్ర ప్రభుత్వం, మావోయిస్టులతో చర్చలు జరపడానికి వచ్చిన ఆటంకం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేట్‌పరం చేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా వామపక్షాల ఆధ్వర్యంలో ఈ నెల 9న దేశవ్యాపంగా కార్మికలోకంతో నిరసన, సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో భూమిలేని నిరుపేదలు ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న వారికి ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఫార్మా కంపెనీల ఏర్పాటుతో భూగర్భ జలాలు కలుషితమై ప్రజలు అనారోగ్య పాలవుతున్నారన్నారు. మునుగోడు నియోజకవర్గంలో కాలుష్యం వెదజల్లుతున్న ఫార్మా కంపెనీలకు వ్యతిరేకంగా ఆగస్టు నెలలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. సమావేశంలో నాయకులు నలపరాజు రామలింగయ్య, అంజాచారి, గురిజ రామచంద్రం, తీర్పాటి వెంకటేశ్వర్లు, నలపరాజు సతీష్ కుమార్, శ్రీను, బండమీది వెంకన్న, పరమేశ, ఊశయ్య, నవీన్‌కుమార్, పాల్గొన్నారు.

పథకాలను వినియోగించుకోవాలి

- డీఆర్డీఏ పీడీ శేఖర్‌రెడ్డి



శిక్షణలో మాట్లాడుతున్న డీఆర్డీఏ పీడీ శేఖర్‌రెడ్డి

డిండి, జూలై 1 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం మహిళల కోసం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని డీఆర్డీఏ పీడీ శేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మహిళా సమాఖ్యల రెండు రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం మహిళా సంఘాలకు అమలుచేస్తున్న అద్దె బస్సులు, సోలార్‌ప్లాంట్‌లు, డ్రోన్‌లు, ప్రమాద బీమా గురించి వివరించారు. వీవోవోబీ (విలేజ్ ఆర్గనైజేషన్ ఆఫీస్ బేరర్స్) విధులు, బాధ్యతలు తెలుసుకొని పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా పీడీని మహిళా సంఘాల సభ్యులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఎనమళ్ల అనిత, కార్యదర్శి జయమ్మ, కోశాధికారి ఎండి.షబానా, తదితరులు పాల్గొన్నారు.

నగదురహిత వైద్యం అందించాలి

- తపస్ రాష్ట్ర అధ్యక్షుడు హనుమంతరావు


సమావేశంలో మాట్లాడుతున్న హనుమంతరావు

నల్లగొండ టౌన్, జూలై 1 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఉపాధ్యాయ, ఉద్యోగులకు వెంటనే నగదురహిత వైద్యం అందించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) రాష్ట్ర అధ్యక్షుడు హనుమంతరావు డిమాండ్ చేశారు. మంగళవారం నల్లగొండ పట్టణంలో నిర్వహించిన సభ్యత్వ నమోదులో ఆయన మాట్లాడారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు నగదు రహిత వైద్యం అందించాలని, అందుకు హెల్త్‌కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న డీఏ, పీఆర్సీలను మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ఇరుగు శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి బత్తిని భాస్కర్ గౌడ్, కోశాధికారి నంద్యాల నర్సిరెడ్డి, నాయకులు లతాకుమారి, మల్లికార్జున్, నిమ్మనగోటి రామకృష్ణ, విష్ణు, శ్రీను, మురళి, పాల్గొన్నారు.

నిలిచిన మిషన్‌భగీరథ నీటి సరఫరా

డిండి, జూలై 1(ఆంధ్రజ్యోతి): మండలంలో మూడు రోజులుగా మిషన్‌భగీరథ నీరు సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని 38 పంచాయతీల్లో తాగునీటి సరఫరా కావడంలేదు. దీంతో ప్రజలు వాటర్ ప్లాంట్‌ల వద్ద నీటిని కొనుగోలు చేయాల్సి వస్తుంది. దీనిపై ఏఈ సాయి వివేక్‌ను వివరణ కోరగా లింగోటం వద్ద పంపులు మరమ్మతులకు గురికావడంతో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడినట్లు చెప్పారు. బుధవారం నుంచి నీరు సరఫరా చేస్తామన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

మాడ్గులపల్లి, జూలై1(ఆంధ్రజ్యోతి): హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని సీపీఎం మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని ఆరోపించారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం హామీలను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకర్, మల్లారెడ్డి, నర్సింహా, శ్రీను ఉన్నారు.

జ్యోతి హాస్పిటల్ మిర్యాలగూడ
JYOTHI HOSPITAL 100బెడ్స్, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ (NABH)
ఆంజనేయ స్వామి గుడి ప్రక్కన, మిర్యాలగూడ, ఫోన్: 9121212386,
సెల్: 7382028366, 9440165959
ముందు జాగ్రత్తలు తీసుకుంటే గుండెపోటును నివారించగలము.
బి.పి. షుగర్, థైరాయిడ్ సమస్యలు అస్తమా, ఉబ్బసం మొదలగునవి.
30సం॥లు దాటి అధిక బరువు ఉన్న వారు చిన్న చిన్న పనులు,
కొద్ది దూరం నడిస్తే ఆయాసం వచ్చే వాళ్ళు ఈ క్రింద సూచించిన గుండెకు
సంబంధించిన పరీక్షలు చేయించుకుంటే కొన్ని ప్రమాదాలను నివారించగలరు.

- OP
- ECG
- 2D Echo
- Serum Creatinine
- Urine Examination test
- Blood Sugar Test
Fasting Blood Sugar
Fasting Urine Sugar
Post Prandial Blood Sugar
RBS, HBA1.C
- LIPID PROFILE
Total Cholesterol
HDL Cholesterol
LDL Cholesterol
VLDL cholesterol
Triglycerides
Total / HDL Cholesterol Ratio
LDL/HDL C.Ratio
- COMPLETE BLOOD PICTURE
మీ గుండెకు అండగా జ్యోతి హార్ట్ ఉందిగా
5000/- 2000/- మాత్రమే
యాంజియోగ్రామ్ మరియు యాంజియో ప్లాస్టీ చేయబడును
గుండె ప్రాబ్లం ఉన్నవారికి స్టెంటు వేయబడును
24గం॥ గుండె డాక్టర్ అందుబాటులో ఉంటారు.

అధ్వానంగా సౌళ్ల రోడ్డు

» ఏళ్ల తరబడి ఇదే పరిస్థితి » పట్టించుకోని అధికారులు- ఇబ్బందులు పడుతున్నరైతులు

(ఆంధ్రజ్యోతి- మాడ్గులపల్లి): మండలంలోని కల్వలపాలెం గ్రామ శివారు నుంచి వేములపల్లి మండలం రావులపెంట వరకు ఉన్న క్రాస్ రోడ్డు వరకు ఉన్న సౌళ్ల రోడ్డు కొద్దిపాటి వర్షానికే చిత్తడిగా మారుతుంది. ఈ రోడ్డు నుంచి గతంలో ప్ర యాణికులు మిర్యాలగూడ- సూర్యాపేట పట్టణాలకు నిత్యం రాకపోకలు కొనసాగించారు. ఈ రోడ్డు పూర్తిగా గుంతలమయంగా మారడంతో రోడ్డువెం ట రైతులు పొలాలకు వెళ్లాలంటే జంకుతున్నారు. 30 ఏళ్లగా రోడ్డును పట్టించుకోకుండా కాలయాపన చేయడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.కంప చెట్లు పెరగడంతోపాటు గుంతలమయం గా మారి రోడ్డును పూర్తిగా పునరుద్దరణ చేపట్టలేదు. రైతులు పంట పొలాలను దున్నించడానికి ట్రాక్టర్లను తీసుకెళ్లాలంటే గుంతలమయంగా ఉం దని, ఈరోడ్డు నుంచి రాలేమని చెప్పడంతో వేములపల్లి మండలం సల్కునూరు గ్రా మం నుంచి తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. గతంలో రోడ్డు ను పునరుద్ధరించాలని ఎన్నిసార్లు అధికారు లు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా పట్టించుకోలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డు గుండా ట్రాక్టర్, కోత మిషన్ వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఈ రోడ్డు గుండా ఎదురెదురు వాహ నాలు ఎదురైనప్పుడు పొలాల్లోకి దిగి పోవాల్సిన దుస్థితి నెలకొంది. అధికారులు స్పందించి రోడ్డును పునరుద్ధరించాలని రైతులు కోరుతున్నారు.



అధ్వాన్నంగా ఉన్న కల్వలపాలెం సౌళ్ల రోడ్డు.


రోడ్డు మరమ్మతు పనులను చేపట్టాలి..



ఈ రోడ్డు పూర్తిగా గుంతలమయంగా మారింది. రోడ్డు వెంట నడవాలంటే నానా అవస్థలు పడాల్సి వస్తుంది. తమ పంటపొలాలకు దున్నడానికి ట్రాక్టర్లు రాలేని పరిస్థితి నెలకొంది. దీంతో చుట్టు తిరిగి వెళ్లాల్సి వస్తుంది. దీంతో సమయం వృధా అవుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు పనులను ప్రారంభించాలి.

- చిట్యాల యాకుబ్(రైతు, కల్వలపాలెం)

ప్రతిపాదనలు పంపిస్తాం



రోడ్డుకు సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం. ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చి న వెంటనే పనులను ప్రారంభించేలా కృషిచేస్తాం.రైతులకు ఇబ్బందులు లేకుండా చేస్తాం.

- పీఆర్ ఏఈ మధు.

నల్లబెల్లం రవాణాపై ప్రత్యేక నిఘా

శ్రీనివాస్, దేవరకొండ ఎక్సైజ్ సీఐ



ఇంటర్వ్యూ Interview

సారా తయారీకి ఉపయోగించే నల్లబెల్లం పౌడర్, పటిక అక్రమ రవాణా నియంత్రణకు నిఘా ఏర్పాటు చేసి దేవరకొండ ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ తెలిపారు. జనవరి నుంచి ఇప్పటివరకు బెల్లం, పటిక, సారా అక్రమ రవాణాకు సంబంధించి 48 వాహనాలను సీజ్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

(ఆంధ్రజ్యోతి- దేవరకొండ)

ఆంధ్రజ్యోతి: సర్కిల్ పరిధిలో నల్లబెల్లం, పటిక, సారాను అరికట్టేందుకు ఏం చర్యలు చేపడుతున్నారు?

సీఐ : జిల్లా టాస్క్‌ఫోర్స్, దేవరకొండ ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో ప్రతిరోజు దాడులు, తనిఖీలు చేస్తున్నాం. బెల్లం, పటికలను తరలిస్తున్న వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: జనవరి నుంచి ఇప్పటివరకు ఎన్ని కేసులు నమోదు చేశారు? ఎంతమందిని అరెస్ట్ చేశారు?

సీఐ: ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటివరకు సర్కిల్ పరిధిలో 250 కేసులు నమోదు చేసి సారా విక్రయిస్తున్న 202 మందిని అరెస్ట్ చేశాం. 7135 కిలోల నల్లబెల్లం పౌడర్, 375 కిలోల పటిక, 48 వాహనాలను సీజ్ చేశాం.

ఆంధ్రజ్యోతి: తాటి, ఈత, ఖర్జూర మొక్కలను పంపిణీ చేస్తున్నారా?

సీఐ: ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో దేవరకొండ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో 38వేల తాటి, ఈత, ఖర్జూర మొక్కలను పంపిణీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం. నర్సరీల్లో మొక్కలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి: దేవరకొండతో పాటు గ్రామాల్లో నడుస్తున్న బెల్టుషాపులు అరికట్టడానికి ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

సీఐ: నిబంధనలకు విరుద్ధంగా బెల్టుషాపులు నడిపిస్తే చర్యలు తీసుకుంటాం. ఫిర్యాదులు చేస్తే దాడులు చేస్తాం.

పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

మిర్యాలగూడ టౌన్, జూలై 1(ఆంధ్రజ్యోతి): నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్య తీసుకోవాలని బీసీ విద్యార్థి సంఘ జిల్లా అధ్యక్షుడు గాదగోని మహేష్‌గౌడ్ అన్నారు. మంగళవారం విలేకరులతో మాట్లాడారు. పట్టణంలోని ఎస్ఆర్ డీజీ పాఠశాలలో నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలు విక్రయిస్తుండగా ఎంఈవోకు ఫిర్యాదు చే సినట్లు తెలిపారు. దీంతో ఎంఈవో లావూరి బాలు పాఠశాల పుస్తకాల గదిని సీజ్ చేసినట్లు చెప్పారు. దాదాపు అన్ని పాఠశాలల్లో పుస్తకాలు విక్రయిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కృష్ణంరాజు, నరేందర్, రమేష్, సైదులు, నరేష్ పాల్గొన్నారు.

విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలి

దేవరకొండ, జూలై 1(ఆంధ్రజ్యోతి): విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగె వెంకటేష్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎంఈవో మాతృనాయక్‌ను కలిసి వినతిపత్రం అందజేసి మాట్లాడారు.పట్టణంతోపాటు మండలాల్లో ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారం చేస్తూ అధిక ఫీజులు వసూళ్లు చేస్తున్నారని, యాజమాన్యాలపై చర్య తీసుకోవాలని వినతిపత్రంలో కోరినట్లు తెలిపారు.వినతిపత్రం అందజేసినవారిలో నాయకులు రాకేష్, చరణ్, సాయి, అనిల్, వంశీ ఉన్నారు.

రైతులకు పాస్ పుస్తకాలు ఇవ్వాలి : సీపీఐ



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

దామరచర్ల, జూలై 1(ఆంధ్రజ్యోతి): మండలంలో ఉన్న అసైన్డ్, ప్రభుత్వ భూమిలో కబ్జాలో ఉన్న రైతులకు ప్రభుత్వం పాస్ పుస్తకాలు అందించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్‌కుమార్ అన్నారు. మంగళవారం వారు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. రైతులు తమ తాతలు, తండ్రుల నాటి నుంచి ప్రభుత్వ భూముల్లో కబ్జాలో ఉండి సాగు చేసుకుంటున్నారని అన్నారు. ఆ భూములే వారికి జీవనాధారమని ప్రభుత్వం స్పందించి సాగు చేసుకుంటున్న భూములకు పట్టా పాస్ పుస్తకాలు అందించి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో ధీరావత్ శాంతి, ధీరావత్ లింగానాయక్, జమ్ముల కోటయ్య, పేరుపొంగు లక్ష్మయ్య, సులేమాన్ పాల్గొన్నారు.

ఆరోగ్య తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం



మిర్యాలగూడలో జ్యోతిప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్, సబ్‌కలెక్టర్ అమిత్ నారాయణ్

మిర్యాలగూడ అర్బన్, జూలై 1(ఆంధ్రజ్యోతి): ఆరోగ్య తెలంగాణ కోసం రాష్ట్రప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బీఎల్ఆర్) అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవాన్ని మంగళవారం స్థానిక ఏరియా ఆస్పత్రిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యరంగాన్ని బలోపేతం చేసేందుకు అవసరమైన నిధులను ప్రభుత్వం కేటాయించిందన్నారు. కనిపించే దైవంతో సమానంగా వైద్యులను ప్రజలు నమ్ముతారని అన్నారు. ప్రజల నమ్మకానికి అనుగుణంగా వైద్యులు నిస్వార్థసేవలందించి ప్రజారోగ్య పరిరక్షణకు సమష్టిగా కృషి చేయాలని కోరారు. కొవిడ్ సమయంలో వైద్యులు కనిపించని శత్రువుతో శాస్త్రీయ యుద్ధం చేసి గెలిచారని కొనియాడారు. వైద్యులకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా తాను అండగా ఉంటానని ఎమ్మెల్యే అన్నారు. ఏరియా ఆస్పత్రిలో త్వరలోనే బ్లడ్‌బ్యాంక్ ఏర్పాటుకు అనుమతులు తెస్తామన్నారు. బ్లడ్‌బ్యాంక్ ఏర్పాటుతో రక్తం నిల్వలు అందుబాటుల్లోకి వచ్చి ఆపద సమయంలో ప్రజలకు ఇబ్బందులు తొలిగిపోతయాన్నారు. అనంతరం వైద్యులను సన్మానించి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్, డిప్యూటీ డీఎంహెచ్‌వో కృష్ణవేణి, కేసా రవి, సూపరింటెండెంట్ శ్రీనివాస్ సమరద్, వైద్యులు ముప్పా రామారావు, నాగేందర్‌బోక్రే, జాడి రాజు, సతీష్‌కుమార్, అంజయ్య, శ్రీనివాసరాజు, కృష్ణప్రసాద్, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని రంగాచార్యులు రంగనాయకమ్మ లయన్స్ కంటి ఆస్పత్రిలో మంగళవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాయామం, యోగా, ధ్యాన సాధనతో అనారోగ్యానికి దూరంగా ఉండొచ్చన్నారు. కార్యక్రమంలో ఆస్పత్రి చైర్మన్ మొక్కపాటి వెంకటేశ్వరరావు, డాక్టర్ ప్రనూష క్రాంతి, సంతోష్ పాల్గొన్నారు.

● దామరచర్ల : మండల కేంద్రంలోని ఎస్‌వీఆర్ పాఠశాలలో మాక్స్‌కేర్ ఆస్పత్రిలో ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యురాలు డాక్టర్ లలిత మాట్లాడుతూ విద్యార్థులు వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఉండాలన్నారు. అనంతరం ఉపాధ్యాయులు వైద్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్వయంపాకుల హరిత, ఆసుపత్రి డైరెక్టర్ కంభంపాటి శ్రీనయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● దేవరకొండ : దేవరకొండలో స్పోర్ట్స్ అసోసియేషన్ భవనంలో పలువురు డాక్టర్‌లను పూలమాలలు, శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌వీటీ, దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవి ప్రకాష్, స్పోర్ట్స్ అసోసియేషన్ నాయకులు ఉమ మహేశ్వర్, అమర్, శ్యాంసన్, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

● హాలియా : హాలియాలో పదేళ్లుగా సేవలు అందిస్తున్న బ్రైట్ స్మైల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి వైద్యుడు డాక్టర్ జలపాటి రాఘవేంద్ర సేవలు అభినందనీయమని ఎంఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ మందా నర్సిరెడ్డి, పీఆర్‌టీయూ రాష్ట్ర నాయకులు మందా సైదులురావు,గౌతమ్ అన్నారు. మంగళవారం డాక్టర్ రాఘవేంద్రను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల బాధ్యులు నెమలి వెంకట్‌రెడ్డి, చెన్ను వెంకట్‌రెడ్డి, మహేందర్, సిబ్బంది పాల్గొన్నారు.



దేవరకొండలో స్పోర్ట్స్ అసోయేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు(ఎన్‌వీటీ), తదితరులు

వ్యవసాయానికి అధిక ప్రాధాన్యం



విత్తనాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ, జూలై 1(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ తెలిపారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో జాతీయ ఆహార భద్రత మిషన్ ద్వారా మంజూరైన జొన్న, కంది విత్తనాల సంచులను లబ్ధిదారులకు అధికారులతో కలిసి పంపిణీచేసి మాట్లాడారు. రాష్ట్రంలో వ్యవసాయాన్ని లాభసాటిగా చేసేంత వరకు ప్రజా ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందన్నారు. వ్యవసాయమంటే దండగ కాదు, పండగని రైతులను రాజును చేయడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. రైతుభరోసా కింద రూ.7,625 కోట్లు రైతుల ఖాతాల్లో జమచేసినట్లు పేర్కొన్నారు. రుణమాఫీ, రైతు భరోసా, సన్నవడ్లకు బోనస్, ఉచిత కరెంట్, స్ప్రింకర్లు, డ్రిప్ సోలార్ గిరి వికాసం పంపుసెట్లు రైతులకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎల్-1, ఎల్-2, ఎల్-3లతో సంబంధం లేకుండా కేవలం నిజమైన అర్హులను గుర్తించి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని అధికారులకు సూచించారు. మొదటి విడతగా నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గానికి 3,500 ఇళ్లు మంజూరయ్యాయని, పేదలందరికీ ఇళ్లు పంపిణీ చేయడమే లక్ష్యమన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను తనిఖీలు చేసి లబ్ధిదారులకు ఎప్పటికప్పుడు డబ్బులు చేరేలా చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, గృహ నిర్మాణశాఖ పీడీ రాజ్‌కుమార్, వ్యవసాయ శాఖ ఏడీ శ్రీలక్ష్మి, మునిసిపల్ కమిషనర్ సుదర్శన్, ఎంపీడీవోలు, ఏఈలు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

బధిర విద్యార్థులకు నోట్ బుక్స్, బ్యాగ్స్ పంపిణీ



బధిర విద్యార్థులకు నోట్ బుక్స్, బ్యాగ్స్, పెన్నుల పంపిణీ చేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

కొండమల్లేపల్లి, జూలై 1 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని సోలిడార్ బధిరుల పాఠశాలలో శ్రీ వాత్సల్య వాలీ ఫౌండేసన్ ఆధ్వర్యంలో బధిర విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోట్ బుక్స్ పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షుడు జయ మాధురి మాట్లాడుతూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మున్ముందు మ రిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అబ్బూరి హృతిక్, కోళ్ల సుజాత, ప్రిన్సిపాల్ వినోద్, చంద్రయ్య పాల్గొన్నారు.

రహదారిపై మట్టి పోయరూ..!

చింతపల్లి, జూలై 1(ఆంధ్రజ్యోతి): మండలంలోని గొడకొండ్ల గ్రామానికి వెళ్లే బీటీ రహదారి సమీపంలో కురిసిన వర్షానికి పూర్తిగా కోతకు గురై గుంతలమయంగా మారింది. నిత్యం వందలాదిగా వాహనదారులు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. రాత్రి వేళల్లో ఈ రహదారి గుండా వాహనదారులు వెళ్తూ ప్రమాదాల బారిన పడుతున్నారు. అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన ఫలితం లేకపోయిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి రహదారిపై మట్టిపోసి సమస్య పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.



కోతకు గురైన గొడకొండ్ల గ్రామానికి వెళ్లే దారి.

కొండమల్లేపల్లి వైద్యాధికారికి సన్మానం

కొండమల్లేపల్లి, జూలై 1 (ఆంధ్రజ్యోతి) : ఉత్తమ సేవలు అందించినందుకు ఉత్తమ మెడికల్ ఆఫీసర్‌గా కొండమల్లేపల్లి పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ ఉషారాణి అవార్డును అందుకున్నారు. ఈ మేరకు వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం నల్లగొండలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి, డీఎంహెచవో పుట్ల శ్రీనివాస్ మంగళవారం అవార్డు ప్రదానం చేశారు.



ఉషారాణిని సన్మానిస్తున్నడీఎంహెచ్‌వో శ్రీనివాస్, పక్కన కలెక్టర్ఇలా త్రిపాఠి

గిరిజన గురుకులాల్లో సమస్యలను పరిష్కరించాలి

దామరచర్ల, జూలై 1(ఆంధ్రజ్యోతి): గిరిజన గురుకులాల్లో సమస్యలను పరిష్కరించాలని గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఎల్.ఎర్రనాయక్ అన్నారు. మండల కేంద్రంలోని మంగళవారం ఆయన గిరిజన గురుకుల పాఠశాలను ఆయన సందర్శించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. విద్యార్థులకు నాణ్యతలేని మధ్యాహ్న భోజనం అందిస్తున్నారని ఆరోపించారు. స్నానపు గదులు, టాయిలెట్స్ అపరిశుభ్రంగా ఉండడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి గిరిజన గురుకుల పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో వినోద్‌నాయక్, నాగేశ్వర్ రావు శ్రీనునాయక్, పాల్గొన్నారు.

బీసీలపై బీజేపీది కపట ప్రేమ

మిర్యాలగూడ టౌన్, జూలై 1(ఆంధ్రజ్యోతి): బీసీలపై బీజేపీ కపట ప్రేమ చూపుతోందని, ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి నియామకమే ఇందుకు నిదర్శనమని బీసీ సంక్షేమసంఘ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పోగుల సైదులుగౌడ్ అన్నారు. స్థానికంగా మంగళవారం మా ట్లా డారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీసీని ముఖ్యమంత్రి చేస్తామని ప్రకటించిన కమలం పార్టీ ప్రస్తుతం అగ్రకులాలకు అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. అధ్యక్ష పదవి బీసీ సామాజిక వర్గానికే కట్టపెడుతామని ఊరి ంచి, ఊరించి మొండి చేయి చూపించారన్నారు. సమావేశంలో సంఘ రాష్ట్ర కార్యదర్శి కర్నాటి శివరామకృష్ణ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుణగంటి వెంకన్నగౌడ్ పాల్గొన్నారు.

జర్నలిస్టులపై దాడులను అరికట్టాలి

దేవరకొండ, జూలై 1(ఆంధ్రజ్యోతి): జర్నలిస్టులపై దాడులు, అక్రమ కేసులను అరికట్టాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ ఫెడరేషన్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం దేవరకొండలో టీయూడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఇటీవల జరిగిన న్యూస్ ఛానెల్ కార్యాలయంపై దాడిని ఖండిస్తూ నినాదాలు చేశారు.కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు నీల సంజీవకుమార్, భానుచందర్, సాయి, చారి, ఆంజనేయులు, నవీన్, హతిరాం, శోభన్, వినయ్, అంజన్, యాదగిరి పాల్గొన్నారు.

రోశయ్య విగ్రహం ఏర్పాటు అభినందనీయం

చింతపల్లి, జూలై 1(ఆంధ్రజ్యోతి): ఆర్యవైశ్య మహాసభ మార్గదర్శి, మాజీ సీఎం కొణిజేటి రోశయ్య విగ్రహం ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం అభినందనీయమని ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పూరె లక్ష్మణ్ తెలిపారు. హైదరాబాద్(జూబ్లీహిల్స్)లో మంగళవారం సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా శాలువాతో ఘనంగా సన్మానించారు. రాష్ట్రంలోని ఆర్యవైశ్యుల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న కృషి ఆమోఘమన్నారు. ఆర్థిక, రాజకీయ రంగాల్లో వైశ్యులు రాణించినప్పుడే సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందన్నారు. ఈ నెల4న హైదరాబాద్(లక్డీకాపూల్)లో విగ్రహం ప్రారంభించినున్నట్లు పేర్కొన్నారు.



సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన లక్ష్మణ్

సీఎం సహాయనిధి పేదలకు వరం



లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న మార్కెట్ చైర్మన్ సత్యం

నిడమనూరు, జూలై 1 (ఆంధ్రజ్యోతి): సీఎం సహాయనిధి పథకం పేదలకు వరం లాంటిదని నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 14 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.5.88 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంగళవారం మార్కెట్ కార్యాలయంలో పంపిణీ చేసి మాట్లాడారు. అనారోగ్యంతో బాధపడుతున్న పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు సీఎంఆర్ఎఫ్ పథకం ఎంతో దోహదం చేస్తుందన్నారు. ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కొండా శ్రీనివాస్‌రెడ్డి, చామల కేశవరెడ్డి, ముల్కు శ్రీనివాస్‌రెడ్డి, ఐతగోని మధు తదితరులు పాల్గొన్నారు.